వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 01, జూన్ 2024 16 పేజీలు



## ట్రీమ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు దక్కించుకున్న


# సింగరేణి సీఎండీ బలరాం



భూపాలపల్లి, ప్రభాతవార్త

సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డును దక్కించు కున్నారు. ప్రముఖ గ్రీన్ మ్యాపుల్ సంస్థ హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్ బలరాంకు ఈ అవార్డును ప్రధానం చేయటం జరిగింది. స్వయంగా తెలంగాణలోని ఆరు జిల్లాల్లో సింగరేణి

16 పేజీలో






## కలెక్టరు సారు అక్రమ ఇసుక

# దందాను ఆపండి..!

- రాజుపేట, కత్తిగూడెం క్వారీల్లో అక్రమ దందా..!
- సర్కారు మారిన ఆగని అక్రమ వ్యాపారం
- చట్టాలకు విరుద్ధంగా భారీ వాహనాలతో తరలిస్తున్న ఇసుక

ములుగు క్రైం, ప్రభాతవార్త:

రాజుపేట, కత్తిగూడెం ఇసుక క్వారీల్లో బహిరంగంగా అక్రమ దందా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఈ అక్రమ దందాను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆ ప్రాంత గిరిజన సంఘాలు కోరుతున్నాయి. ఆయా ఇసుక క్వారీల నుండి అటవీ చట్టాలకు విరుద్ధంగా భారీ వాహనాలతో ఇసుకను తరలించి ఒక స్టాక్ పాయింట్ వద్ద నిల్వలు చేసి విక్రయించడం ద్వారా కొందరు అక్రమార్కులు కోట్లు దండుకుంటున్నారని ఆయా సంఘాలు పేర్కొంటున్నాయి. దీని ద్వారా గిరిజనులకు అన్యాయం జరగడంతో పాటు ప్రభుత్వఆదాయానికి కూడా భారీగా గండి కొడుతుందని వారు అంటున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా యదేచ్చగా సాగిందని వారు పేర్కొంటున్నారు. అయితే ఇటీవల బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి అక్రమ ఇసుక దందా విషయంలో మార్పులేకుండా సాగుతోందని వారు ఆరోపిస్తున్నారు.

2లో..

16పేజీలో

## భయం లేని

# మిల్లర్లు






- సిఎంఆర్ ధాన్యాన్ని అమ్ముకుంటున్న వైనం
- అధికారుల ఉదాసీనతతోనే మిల్లర్ల బరితెగింపు
- చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా అధికారుల తీరు

16పేజీలో

మహబూబాబాద్, ప్రభాతవార్త:

సిఎంఆర్ ధాన్యాన్ని కొందరు మిల్లర్లు తమ సొంత సరుకు మాదిరిగా అమ్ముకుని వ్యాపా రానికి పెట్టుబడులుగా వాడు కుంటున్నారు. ఇదొక పెద్ద కుంభకోణం... మహబూబాబాద్ జిల్లాలో బైటపడిన అక్రమం విలువ సుమారు రూ.31కోట్లు... ఇంకా బయటపడకుండా ఎన్నికోట్లకు ఉందో..? నదురు బెదురూ లేకుండా మిల్లర్లు బరి తెగింపుపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. కొందరు కక్కుర్తి అధి కారుల అండ లేకుండా మిల్లర్లు ఇంతగా బరి తెగిస్తారా అంటూ కొందరు బహి రంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. సిఎంఆర్ ధాన్యంపై నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారుల తీరు

# మత్తు చిత్తు



- జిల్లాలో యథేచ్ఛగా గంజాయి లభ్యం
- యువత, విద్యార్థులే మెయిన్ టార్గెట్
- నిర్మానుష్య ప్రదేశాలు, విద్యాకేంద్రాలు అడ్డాలు
- సరదాగా మొదలై వ్యసనంగా మారుతున్న వైనం
- ఈ ఏడాదిలో 34 కేసులు.. 68 మంది నిందితుల పట్టివేత
- గంజాయి సేవించి ఆస్పత్రి పాలవుతున్న యువత
- ఆందోళన కలిగిస్తున్న వరుస ఘటనలు
- ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా.. అటకెక్కిన నియంత్రణ

2లో..



# మత్తు..చిత్తు

**మొదటి పేజి తరువాత**

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త : గంజాయి మత్తు.. ఓరుగల్లు ప్రాంత యువతను చిత్తు చేస్తున్నది. అనేక ఏళ్లగా పట్టణ ప్రాంతాలు గంజాయి రవాణాకు అడ్డాగా మారుతుంది. మహా రాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి కిలోల కొద్ది గంజాయి తరలించే ముఠాలు ఇప్పుడు కొత్తకొత్త మార్గాలను అన్వేషిస్తూ యథేచ్ఛగా గంజాయి మత్తును యువతకు అంటగడుతున్నది. ఇంజనీరింగ్ విద్యార్థులు, యువ కులు, ఆకతాయిలను టార్గెట్ చేసుకుని వ్యసనం బారిన పడేలా చేస్తున్నది. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించవచ్చన్న దురాలోచనతో కొంతమంది పక్క రాష్ట్రాలోని గంజాయి ముఠాలతో సంబంధాలు ఏర్పరచుకొని ఈ ప్రాంతానికి గంజాయి తీసుకువచ్చి విక్రయాలు జరుపుతున్నారు. వరంగల్ జిల్లా కమిషనరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో చాలాకాలంగా గంజాయి రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నది. హైదరాబాద్ తర్వాత అధికంగా ఉమ్మడి వరంగల్‌లో గంజాయి కేసులు నమోదవుతున్నాయి.

**జీవితాలు నాశనం..**

యువత మత్తు కోసం ఆరాటపడుతూ జీవితాలను నాశనం చేసుకుంటోంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు వరంగల్ కమిషనరేట్ పరిధిలో 34 కేసులు నమోదు కాగా, 470 కిలోల గంజాయి పట్టు కున్నారు. 68 మంది నిందితులను అరెస్ట్ చేశామని పోలీస్ అధికారులు చెబు తున్నారు. వీరు ఎక్కువగా విద్యా కేంద్రాలు, హాస్టళ్ళు, వెంచర్లు, నిర్మానుష్య ప్రదేశాలను అడ్డాగా మార్చుకుని విక్రయిస్తున్నారు. దీనికి బానిసైన యువకులను ఆసరగా చేసుకుని కొంతమంది అక్రమ వ్యాపారాన్ని యథేచ్ఛగా సాగిస్తున్నారు. తమ పిల్లలు పెడదారిన పడు తున్నా.. తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

**మత్తు కోసం ఆరాటం..**

మత్తు కోసం ఆరాటపడుతున్న యువత పలు రకాల డ్రగ్స్‌ను ఆశ్రయిస్తోంది. రేటు ఎక్కువైనా పర్వాలేదు కానీ మత్తు ఎక్కువ కావాలంటూ తాపత్రయపడుతున్నారు. సిగరేట్ల రూపంలో గంజాయికి, ఇతర మాదక ద్రవ్యాలకు అలవాటుపడుతున్నారు. దీనిని ఆసరగా చేసుకున్న కొందరు వ్యక్తులు గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను సరఫరా చేసి కాసులు సంపాదించుకుంటున్నారు.

**పోలీసులకు చిక్కకుండా విక్రయం..**

గంజాయి విక్రయించే వాళ్లు పోలీసులు చిక్కకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గతంలో చిన్న చిన్న ప్యాకెట్లలో గంజాయి సరఫరా చేసే వారు. కానీ, ఈ మధ్య చాకెట్ల రూపంలో గంజాయి సరఫరా జరుగుతుంది. ఈ గంజాయి సరఫరా చెయిన్ సిస్టంలా సాగుతోంది. రద్దీగా ఉండే ప్రాంతాలు, బస్టాండ్‌లతో పాటు చౌరస్తాలు, పార్కులు, హాస్టళ్ల గంజాయి విక్రయించే అడ్డాగా మారుతున్నాయి. పోలీసులు గట్టి నిఘా పెట్టామని చెబుతున్నా.. దీనిపై ఎంత వరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

**తల్లిదండ్రుల నిర్లక్ష్యం..**

యుక్త వయసులో ఉన్న తమ పిల్లలపై కుటుంబ సభ్యులు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం నక్కచ్చిగా కనిపిస్తోంది. వారు ఇలాంటివి గమనించ లేకపోవడంతో పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతోంది. ఇప్పటికే మత్తుకు లోనై వారు డిప్రెషన్లోకి వెళ్లిపోతున్నారు. గంజాయి అడ్డాలను గుర్తించి నిఘా పెంచాలని, యువకులను గుర్తించి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## మచ్చుకు కొన్ని ఘటనలు..

ఈనెల 28న ఆంధ్రప్రదేశ్ నుంచి వరంగల్‌కు అక్రమంగా తరలిస్తున్న 16 కేజీల గంజాయిని ములుగు జిల్లా ఏటూరునాగారంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్‌లో దీని విలువ రూ.4లక్షల వరకు ఉంటుంది.ఈనెల 8వ ఆంధ్రప్రదేశ్ నుంచి మహారాష్ట్రకు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను వరంగల్‌లో పట్టుకున్నారు. వారి నుంచి 192 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్‌లో దీని విలువ రూ.50 లక్షల వరకు ఉంటుంది.మే 5న చింతపండు బస్తాల మధ్యలో 9.5 కిలోల ఎండు గంజాయిని రవాణా చేస్తున్న నలుగురు హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.ఏప్రిల్ 21 తేదీన హనుమకొండ పద్మాక్షికాలనీలోని శ్మశనవాటిక సమీపంలో నలుగురు వ్యక్తులు గంజాయి తాగుతూ పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి రెండు కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

# ఎలక్ట్రానిక్స్ అగ్రికల్చర్‌లో

## పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా పొందటం పట్ల హర్షం

చిగురుమామిడి, ప్రభాతవార్త : చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కొంకట అనూష ఉస్మానియ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అగ్రికల్చర్‌లో పీహెచ్‌డీ పట్టా పొందినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. ప్రస్తుతం అనూష ఆదిలాబాద్ జిల్లాలో టిడబ్ల్యూడిసిలో డిగ్రీ అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నిజాం కాలేజ్ ప్రొఫెసర్ సివి రంజని గారి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు తెలిపారు. చిన్న వయస్సులోనే అధ్యాపకురాలిగా ఉద్యోగం సంపాదించడం, పీహెచ్‌డీ డాక్టరేట్ పొందడం పట్ల సహచర అధ్యాపకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, బొమ్మనపల్లి గ్రామస్థులు అభినందించారు.



# జిల్లా అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

మెట్‌పల్లి, ప్రభాతవార్త: పట్టణంలోని మినీ స్టేడియంలో జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను జిల్లా అధ్యక్షుడు విబి మహార్షి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని క్రీడలు తప్పనిసరిగ నిత్య జీవితంలో భాగం కావాలని అన్నారు. ప్రతి రోజు వ్యాయామం చేయడం వలన ఆటల్లో రాణిస్తారని మారుమూల గ్రామాల క్రీడాకారులను వెలికి తీయాలని ఉద్దేశ్యంతో ఈ క్రీడా పోటీలను రాష్ట్రములో నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడా పోటీల్లో 260 మంది విద్యార్థులు క్రీడాకారులు వయసు 8 నుండి 12 సంవ్సరాలు బాల బాలికలు పాల్గొన్నారని తెలిపారు. 50 మీటర్ల రన్నింగ్, 300 మీటర్ల రన్నింగ్ స్టాండిర్ బ్రాడ్ జంప్, 100, 400,600 మీటర్లు రన్నింగ్, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలో సెలక్ట్ అయిన 15 మంది విద్యార్థులు వచ్చేనెల 7న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బైకెయేని కొమురయ్య, ఉపాధ్యక్షులు గజెల్లి రాందాస్, ఎడ్లపురం అంజయ్య, కార్తీక్, శంకర్, క్రీడా ఉపాధ్యాయులు రాజశేఖర్, భవాని, ప్రశాంత్, కొమరయ్య, శ్రీలత, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ చీరలతో నేత కార్మికుల బతుకులు అగం చేసిన బిఆర్ఎస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : సిరిసిల్ల పట్టణంలో నేత కార్మికుల బతుకులు అగం చేసింది మాజీ మంత్రి కేటిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం కేకే మహేందర్ రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన కేటిఆర్ ఉత్తరాలు రాస్తున్నారని,ఎంత సేపు ఆరోపించడం కాదని సమస్య పరిష్కార మార్గాలు చూపాలని హితవు పలికారు. సిరిసిల్లలో నేతన్న చావులన్ని ప్రభుత్వ హత్యలే అంటున్న కేటిఆర్ ఈ హత్యలకు మూలం నువ్వు కాదా అని ప్రశ్నించారు. సిరిసిల్ల నేత కార్మికుల కష్టలకు గత ప్రభుత్వం కారణం అంటున్నారు. పవర్‌లూం పరిశ్రమను అమ్ముకునే పరిస్థితి కేటిఆర్ తీసుకరావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ భూములను కేటిఆర్ అనచరులకు 250 ఎకరాల భూమిని పంచడం జరిగిందని ఆరోపించారు.పంచభూతలను గత ప్రభుత్వంలో దోచుకోవడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేత కార్మికుల కష్టలను చూసి పెండింగ్ బకాయిలను 110 కొట్లలను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో చొప్పదండి ప్రకాష్, గడ్డం నర్సయ్య, శివప్రసాద్, బైరినేని రాము, మునసాప్తా, శ్రీకాంత్, రవి, కూడిక్యాల రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు పాటించాలి

## ఎస్పై తిరుపతిరావు

వెంకటాపురం(నూగూరు),జూన్30,(ప్రభాతవార్త):



వాహదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించడంతోపాటు,సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలి అని లేకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటాం అని ఎస్సై కొప్పుల తిరుపతిరావు అన్నారు.ఆయన మండల పరిధిలోని పాలెం గ్రామ శివారులో ఆదివారం నాడు వాహన తనిఖీలు చేపట్టారు మండల కేంద్రంకి వచ్చే వాహనాలతోపాటు భద్రాచలం వైపుగా వెళ్ళే వాహనాల ధృవపత్రాలు పరిశీలించడంతోపాటు.క్షుణ్ణంగా తనిఖీలు చేశారు సరైన ధృవపత్రాలు లేని వాహనాలకు జరిమాన విధించారు. అనుమానితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈకార్యక్రమంలో అయనతోపాటు సీఆర్పీఎఫ్ సిబ్బంది,స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న ముఖ్యమంత్రి ఓఎస్డీ

- గోశాల సందర్శన - కోడెల సంరక్షణ కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వస్తితో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మండపంలో వారికి వేదోక్త ఆశీర్వచనం అందించారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లో గల రాజన్న గోశాలను ముఖ్యమంత్రి ఓఎస్డీ సందర్శించి, కోడెల స్థితిగతులను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గోశాలలో కోడెలకు ఇచ్చే పచ్చి గడ్డి, కాన్పెలేజ్, సోయాబీన్, పల్లి పిండి, తవుడు, ధనము, బబ్బరలను పరిశీలించి, అనంతరం గోశాలలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో ముఖ్యమంత్రి ఓఎస్డీ మాట్లాడారు. సిఎం ఆదేశాలతో రాజన్న గోశాలను సందర్శించానని తెలిపారు. రాజన్న ఆలయానికి రాజన్న కోడెలు ఎంతో ప్రాముఖ్యమని, సిఎం ప్రత్యేకంగా స్వయంగా తెలిపారని, ఇది వరకే గోశాలను ఎండోమెంట్ కమిషనర్ సందర్శించారని, 400 ఉండాల్సిన గోశాల షెడ్‌లో 1500 వరకు ఉన్నాయని, కొంత అనారోగ్యం కారణంగా కోడెలు మృతి చెందుతున్నాయని, బురద నీరు లేకుండా సిసి రోడ్డు నిర్మాణం, కొత్త షెడ్స్ నిర్మాణం కోసం ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. గోశాల ఆధునీకరణ కోసం మరిన్ని నిధులు వెచ్చిస్తున్నామని, కోడెల సంరక్షణ కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మళ్లీ రైతులకు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని, రాజన్న గోశాలల పర్మనెంట్‌గా వైద్య సిబ్బందిని నియమించనున్నామని, భక్తుల మనోభావాలను గౌరవించేందుకు ప్రతి చర్య తీసుకోవడం జరుగుతుందని అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ వేములవాడ దేవాలయ అభివృద్ధిపై సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారని అన్నారు. గత 5 నెలల క్రితమే రాజన్న ఆలయం, గోశాల అభివృద్ధి కొరకు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారని తెలిపారు. సిఎం సహకారంతో గలంలో వెనక్కి వెళ్లిన విటిఎడిఎ నిధులు రూ.20 కోట్లను తిరిగి రప్పించడం జరిగిందని, మధ్యలో ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధిలో కొంత ఆలస్యం జరిగిందని అన్నారు. రాజన్న కోడె మొక్కులు చెల్లించుకునే భక్తులు ఆరోగ్యంగా, పాలు మరచిన, నిర్ణీత వయస్సు నిండిన కోడెలను మాత్రమే సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట ఈఈ రాజేష్, డిఈలు రఘునందన్, రామేశ్వర్ రావు, ఏఈఓలు హరికిషన్, జయకుమారి, ప్రతాప నవీన్, బ్రహ్మణగారి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, నటరాజ్, నాగుల మహేష్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఈవో సిసి ఎడ్ల శివ సాయి, ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులున్నారు.

# గ్రామ పంచాయతీలో పెండింగ్ బిల్లులను ఇప్పించండి

- గవర్నర్‌ను కలిసి కోరిన సర్పంచ్‌ల ఫోరం
- ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్

ముత్తారం, ప్రభాతవార్త: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలో పెండింగ్ బిల్లులను ఇప్పించాలని తెలంగాణ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణను హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో ఆదివారం కలిసి వినతి పత్రం అందజేసి కోరినట్లు ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ తెలిపారు. రాష్ట్రంలో 2019-24 కాల వ్యవధిలో వ్యక్తం చేశారు.

# అర్హులకే ఇళ్ల పట్టాలు దక్కాలి

కేసముద్రం రూరల్,జూన్30,ప్రభాతవార్త

మండలంలోని భూక్యరాం తండాలోని అర్హులైన ఇళ్లస్థలాలు దక్కాలని తండావాసులు ఆదివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు గత 2008సంవత్సరంలో 399సర్వే నెంబర్‌లో వంద జగాల చొప్పున ఇండ్ల స్థలాలు కేటాయించి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. తమ ఆర్థిక పరిస్థితి బాగాలేక అప్పుడు ఇళ్లు నిర్మించుకోలేకపోయామని 2016లో ఇళ్లు నిర్మించుకుందామని వెళితే నాడు అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అడ్డుకున్నారన్నారు. నాటి నుండి జిల్లా కలెక్టర్‌లకు, ప్రజాప్రతినిధులకు సమస్య విన్నవించినా పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మద్యకాలంలో కొంతమంది అనర్హులకు కూడా ఇళ్ల స్థలాల పట్టాలిచ్చారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు చొరవచూపి అనర్హుల ఇళ్ల పట్టాలను తొలగించి



అర్హులకు కేటాయించి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈ ధర్నాలో నునావత్ ధర్మా, నరేష్, జమ్మి, మంగలి, బుజ్జి, తారకి, సరోజ, రజిత, సువలి, శాంతి, మంజుల, పామప తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమ కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట, జూన్ 30, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల వయోవృద్ధుల సంక్షేమ కమిటీని సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక జాగృతి స్కూల్ నందు సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఏర్పరచుకొనుటకు తీర్మానించారు. ఈ కమిటీలో గౌరవాధ్యక్షులుగా వరంగంటి మల్లయ్య, అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ములుక సాంబయ్య, ఉపాధ్యక్షులుగా నరసింహాచారి, అడుప సత్తయ్య, తాళ్లపల్లి కొమ్మాలు, కోశాధికారిగా వరంగంటి కుమారస్వామి, సంయుక్త కార్యదర్శులుగా ముత్యం సాంబయ్య, గట్ల కిష్టయ్య, ప్రచార కార్యదర్శిగా కేతిడి సమ్మిరెడ్డిలు



ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులు దోనికల వీరయ్య, కంది నారాయణరెడ్డి, ఉపేంద్రచారి, రాదారు ప్రతాప్‌రెడ్డి, కోరె కట్టయ్య, ముఖ్య సలహాదారులుగా పత్తి సంజీవరెడ్డి, సిద్ద కుమారస్వామిలు ఉన్నారు.

# ఫ్రెండ్స్ యూత్ నూతన కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట, జూన్ 30, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్‌నగర్ కాలనీలో యూత్ సభ్యులు నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పెద్దలు, వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ అధ్యక్షుడు బారపాక నవీన్ సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా మాదాసి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు చాతాల్ల గణేష్, చాతాల్ల ఈశ్వర్ ప్రధాన కార్యదర్శిగా బొమ్మకంటి సాగర్, కార్యదర్శులుగా జంగిలి భరత్, కోశాధికారిగా ఆకులపల్లి నరేష్, గౌరవ అధ్యక్షుడిగా బర్ల దేవదాసు, కార్యవర్గ సభ్యులుగా సాధు శివ, అందె ప్రవీణ్, సాధు అనిల్, జంగిలి దిలీప్, జంగిలి కేశవ, జంగిలి పవన్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జంగిలి సమ్మయ్య, వ్యవస్థాపక



అధ్యక్షులు సాదు నర్సింగరావు, నార్మెట యాదగిరి, సాధు రాజు, మాజీ అధ్యక్షులు జంగిలి కిరణ్, సింగిరెడ్డి అనిల్, మందుల సాగర్, బారపాక నవీన్, సుదర్శన్, అజయ్, సురేష్, ప్రశాంత్, జె.అజయ్, మహేష్, భాస్కర్, సతీష్, జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులు పెన్షన్‌లు మంజూరు చేయాలి

## -సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు(ఎం) మండలం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులు, పెన్షర్లులకు కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న అర్హులందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు, పెన్షన్లను ఇవ్వాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఆత్మకూర్(ఎం) మండలంలో ముఖ్య కార్యకర్తలా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే తెల్ల రేషన్ కార్డు, పెన్షన్‌లు అందరికీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, ఎరుకల పాపయ్య, సీఐటీయు సలహాదారుడు సామ శ్రీనివాస్ రెడ్డి, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా సీపీఎం పోరుబాట జయప్రదం చేయండి

## -కల్లూరి మల్లేశం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ పల్లె పల్లెనా సీపీఎం పోరుబాట జూలై 1 నుంచి 15 వరకు జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి బొలగాని జయ రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు మల్లేశం మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకత్వం పరిశీలించి ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారుల దృష్టికి వినతిపత్రాలు ద్వారా ధర్నాల ద్వారా తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు భోగ రమేష్, చిన్న బత్తిని రోమన్, బందెల పోచయ్య, వద్దెబోయిన మహేందర్, చెరుకు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని చందుపట్ల ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని ఎనిమిది గ్రామాల రైతులతో ఆదివారం సంఘం అధ్యక్షుడు మందడి లక్ష్మీనరసింహారెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ముఖ్యఅతిధిగా వ్యవసాయ శాఖ అధికారి పాల్గొన్నారు. అభిప్రాయ సేకరణ అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ.. సమావేశంలో పాల్గొన్న మెజారిటీ రైతులు ఐదు నుండి పది ఎకరాల వరకు, వ్యవసాయం చేస్తూ, వాణిజ్య పంటలు సాగు చేసిన భూములకు రైతు బంధు ఇవ్వాలని, అలాగే పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ రూ.వేయి ఇవ్వాలని, సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇచ్చి రైతాంగాన్ని ప్రోత్సహించాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాలకవర్గం సభ్యులు, వ్యవసాయ అధికారులు, ఫీల్డ్ ఆఫీసర్, చందుపట్ల సంఘం సిబ్బంది, ఎనిమిది గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పాల చైర్మన్‌గా వెంటపర్తి రాజిరెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం కుర్రారం బాల సొసైటీ చైర్మన్‌గా ఆదివారం వెంటపర్తి రాజిరెడ్డి ఎనిమిదవ సారి ఎన్నికైన సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. చైర్మన్, కార్యవర్గ సభ్యులకి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. గ్రామ పాల సొసైటీని అభివృద్ధి పదంలో రైతులకు అండగా ఉంటూ పదవిలో కొనసాగుతూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని పాండవుల బసవయ్య గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# ద్విచక్ర వాహనం లారీ ఢీ ఒకరికి తీవ్ర గాయాలు

ఐనవోలు,జూన్30,ప్రభాతవార్త



ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలైన సంఘటన ఆదివారం పున్నేలు క్రాస్ రోడ్డు వద్ద జరిగింది. ఎస్సై గైకాడి అనిల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల అభిలాష్ తన స్టడీ సర్టిఫికెట్లను ఆయన బంధువుల వద్ద నుండి తీసుకోవడం కోసం స్వగ్రామం నుండి బైక్‌పై వెళ్లాడు. ఈ క్రమంలో పున్నేలు క్రాస్ రోడ్డు వద్ద మూలమలుపు తిరిగే క్రమంలో ఖమ్మం వైపు నుండి వరంగల్‌కు వెళ్తున్న లారీ దాని డ్రైవర్ అజాగ్రత్తతో అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనదారుడికి ఎడమ కాలు విరిగి ఇతర చోట్ల తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని వెంటనే ఎంజీఎంకు తీసుకెళ్లి అక్కడి నుండి యశోద ఆసుపత్రికి తరలించారు. అభిలాష్ తాత మామిండ్ల రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చచేపట్టిన తర్వాత మొదటిసారి జన్ కి బాత్ 111 ఎపిసోడ్‌ను మండల నాయకులతో కలిసి టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరుసగా ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి ప్రధానమంత్రిగా మోడీని అధికారంలోకి తీసుకురావడం, ప్రజలు బీజేపీకి కట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 8 ఎంపీ సీట్లు గెలిచి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు భానోతు శత్రు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు, మండల కార్యదర్శి ఎలుగల భాను, మండల అధికార ప్రతినిధి కందుకూరి వేణు, బూత్ అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య స్మృతులు తలుచుకున్న పూర్వ విద్యార్థులు

**-1985-86 పదవ తరగతి**

**విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

*మల్హర్‌రావు, జూన్ 30, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86వ సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. 38 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని తమను తాము నూతనంగా పరిచయం చేసుకున్నారు. సుదీర్ఘకాలం తర్వాత కలిసిన స్నేహితులు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. పూర్వ విద్యార్థుల్లో ఒకరైన మండల ఎంపీపీ చింతలపల్లి మలహలరావు మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో పదో తరగతి పూర్తి చేసుకొని 38 సంవత్సరాల క్రితం విడిపోయిన బాల్య స్నేహితులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని, తరగతి గదిలో గురువులు నేర్పిన పాఠాలు జీవితంలో అనేక సదర్భాలలో స్ఫూర్తిని పింపాయని ఆయన అన్నారు. ఇంత చక్కటి కార్యక్రమం రూపొందించి ముందుండి నడిపిన తమ తోటి స్నేహితులకు కృతజ్ఞతలు తెలియజేశారు.






## దళిత బంధు నిధులు తక్షణమే విడుదల చేయాలి

**-జిల్లా స్థాయిలో కలెక్టర్ గార్లు ఖాతా లో లబ్దిదారుల నిధుల ఫ్రీజ్**

**-ప్రభుత్వం వెంటనే దళిత బంధు నిధులు విడుదల చేయాలి...**

**-బిఎస్పి మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు డిమాండ్**

*కాటారం, జూన్ 30, ప్రభాతవార్త*



దళిత బంధు పథకంలో ఎంపిక అయినా లబ్దిదారులకు సంబందించిన నిధులను తక్షణమే విడుదల చేసి నిరుపేద దళితులకు న్యాయం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు రాజబాబు అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వ హయాంలో నిరుపేద దళిత యువతి, యువకులకు ఉపాధి కల్పించి వారి జీవితాల్లో గొప్ప వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు పథకం అమలుకు రూపకల్పన చేయడం జరిగిందని ఈ పథకంలో లబ్దిదారుల ఎంపిక విది విధానాలను అనుసరించి అత్యంత పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని, ఎంపిక చేసి లబ్దిదారుల వివరాలతో కూడిన బ్యాంక్ అకౌంట్లో ఓపెన్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో, జిల్లాస్థాయిలో కలెక్టర్ లు ఖాతా లో దళిత బంధు లబ్ధిదారులకు మంజూరు అయిన నిధులు ఫ్రీజ్ కావడం జరిగిందని అన్నారు. దీంతో దళిత బంధుకు ఎంపికైన లబ్దిదారులు తమ యూనిట్స్ కొనుగోలుకు నిధులు ఎప్పుడు వస్తాయోననవి ఆందోళనలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారములోకి వస్తే దళిత బందు యూనిట్స్ నిధులు 10 లక్షల రూపాయల నుండి 12 లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందుపరచడం జరిగిందని తెలిపారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ హయాంలో మంజూరైన దళిత యువతీ, యువకులందరి ఉపాధి కోసం, నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వము వారి మేని ఫెస్టో లో ప్రకటించిన హామీ మేరకు 12 లక్షల రూపాయల చొప్పున అంది ంచి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని బహుజన్ సమాజ్ పార్టీ పక్షాన కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థిని పరామర్శించిన ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్

*నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త*



మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థి ఓరుగంటి జశ్వంత్‌ను ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ పరామర్శించారు. దుగ్గొండి మండలంలోని గిర్నిబావి, మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ఓరుగంటి జశ్వంత్ అనే విద్యార్థి గత వారం రోజుల నుండి జ్వరంతో బాధపడుతూ తీవ్ర ఇబ్బంది పడుతున్న సంఘటన హౌస్‌మాస్టర్, ప్రిన్సిపాల్‌కి చెప్పినప్పటికి పట్టించుకోలేదన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థుల పట్ల వివక్షత చూపుతూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రశాంత్, వినయ్, శ్రీకాంత్, ప్రమోద్, రాజు మాధురి, తదితరులు పాల్గొన్నారు.

## బుద్దపౌర్ణమి పురస్కారాన్ని అందుకున్న శంకరాచార్యులు

*నల్లబెల్లి, జూన్ 30, ప్రభాతవార్త*



మాజి ప్రధాని భారతరత్నత బహుబాషా ప్రజ్ఞాశీలి డాక్టర్ పీ.వీ.నర్సింహరావు జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలుగు వెలుగు జ్ఞాన బుద్ధపౌర్ణమి జాతీయ పురస్కారాన్ని నిర్వాహకులు నల్లబెల్లి మండలం కన్నారావుపేట గ్రామానికి చెందిన వాస్తు జ్యోతిష్య పురోహితుడు కసివోజుల శంకరాచార్యులకు ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విశ్వకళా విరాట్ బ్రహ్మ డాక్టర్ వంగాల శాంతికృష్ణ ఆచార్యులు మాట్లాడుతూ తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ గొప్ప కార్యక్రమం అభినందనీయమని బాషపై పట్టు మన సంస్కృతి సాంప్రదాయాలపై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. అనంతరం శంకరాచార్యులకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హాస్య నటుడు ఆర్ఎన్ నంద, జాతీయ ఛైర్మన్ పోలోజు రాజ్‌కుమార్ తదితర సాహితి వేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ జె.కె. బుచ్చయ్య

*కాటారం, జూన్ 30, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపల్ జె.కె. బుచ్చయ్య గారి పదవి విరమణ మహోత్సవాన్ని కళాశాల బృందం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్.సి.ఓ. ఏ. రాజ్యలక్ష్మి గారు హాజరయ్యారు. గురుకుల విద్యాలయాల్లో వివిధ హోదాల్లో టి.జి.టి., పి.జి.టి., జి.ఎల్ గా మరియు ప్రిన్సిపల్ గా తన 33 ఏళ్ల ఉదోగ్య ప్రస్థానాన్ని మహోన్నతంగా కొనసాగించి, వేలాది మంది గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి, నేడు ఆదివారం పదవి విరమణ పొందారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ హోదాల్లో సేవలందిస్తున్న బుచ్చయ్య సార్ గారి పూర్వ విద్యార్థులు, టీ గురుకులం, ట్రైట యూనియన్ బాద్యులు, కళాశాల స్టాప్ బుచ్చయ్య సార్ గారితో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. వీరి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కాంక్షించరు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్య గారి సతీమణి శోభారాణి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ హెచ్. రాజేందర్, దామరవంచ, ములుగు ప్రిన్సిపల్లు నీలం ముత్తయ్య, ఎన్. నారాయణ నాయక్, ఎస్. కుమార్, పి.డి. లు వెంకటేశ్వర్లు, వెంకటేష్, రమణ, మంతెన శ్రీనివాస్, టీ గురుకులం యూనియన్ పి.ఎస్. కమలాకర్, ట్రైట్ యూనియన్ సిరిసిల్ల శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్దులకు వంట సామాగ్రి ముడి సరుకులు పంపిణీ

*గణపురం, జూన్ 30, ప్రభాతవార్త*



అమృత వర్షిణి అక్షర స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న వృద్ధ నిరాశ్రయుల ఆశ్రమంలో అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ రవనగర్ ఆధ్వర్యంలో వంట సరుకులు, ఇతర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ మిషనరీ ఇంచార్జి మౌల్వి అయాన్ పాషా మాట్లడుతూ... ఇస్లాం మతం శాంతియుత జీవనానికి ప్రతీక అని ఇస్లాం మంతం ధార్మికత తో పాటు మానవత్వంకు పెద్దపీట వేసిందన్నారు. మతాలు వేరైనా మానవులందరు ఒక్కటి అన్నారు. బిన్నత్వంలో ఏకత్వంగా మానవులందరు కలిసిమెలిసి జీవించాలని కోరారు. అందరిని ప్రేమించు, ఎవ్వరినీ ద్వేషించకు అనే నినాదంతో మానవసేవే మాధన సేవ అనే భావంతో యావత్ ప్రపంచంలో అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అహ్మదీయ ముస్లింలు ప్రపంచ ముస్లింల అధినేత హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ సారథ్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి వరంగల్ జనరల్ సెక్రటరీ మస్తాన్ పాషా, రవి నగర్ అధ్యక్షుడు ముహమ్మద్ యాకూబ్, యూత్ అధ్యక్షుడు ముహమ్మద్ షరీఫ్, స్థానిక మొల్వి సబ్ సయ్యద్ యాకుబ్ అలి, మొల్వి రహిమొద్దీన్ ,హకీమ్, ముస్తఫా, అదీమ్, లబీబ్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**-ఉపాధ్యాయుల పాదాలకు పాలాభిషేకం**

**-28 ఏళ్ల జ్ఞాపకాలను నెమరు**

*చిట్యాల, జూన్ 30, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995-96 టెన్త్ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఆకట్టుకుంది. గత 28 ఏళ్లుగా వివిధ హోదాల్లో స్థిరపడ్డా పూర్వ విద్యార్థులు సుమారు వందమంది పాఠశాలలో కలుసుకొని చిన్ననాటి తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ, ప్రస్తుత స్థాయిని వివరించడం జరిగింది. స్వర్గస్తులైన ఉపాధ్యాయులు, విద్యార్థులను స్మరిస్తూ మౌనం పాటించారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థులంతా పాదాలక పాదాభివందనం చేసి వారి గురుభక్తిని చాటుకున్నారు. ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, రామ్మోహన్, బిక్షపతి, ఐలయ్య, సోమేశ్వర్, మురళి, శ్యాంసుందర్, నాగరత్నమ్మలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, వారి ఆశీస్సులు పొందారు. సుమారు వందమంది పూర్వ విద్యార్తులు పాఠశాల ఆవరణంలో ఒక్కసారిగా కనిపించడం పాఠశాల ఆవరణం అంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కృష్ణమూర్తి, సుభాష్, శివ, శ్రీధర్, కోటి, చందర్, గంగాధరి రవీందర్, సునీత, భారతి, లలిత, శారత, పద్మ, సుభాషిని పూర్వ విద్యార్థుల బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పెద్దల వైద్యం మీద ఉన్న శ్రద్ధ పేదల వైద్యం మీద లేదా

**-దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త- బాలసముద్రం:



ముఖ్యమంత్రి ఈ చరిత్రాత్మక నగరానికి కేవలం ఒక ప్రయివేటు హాస్పిటల్ ప్రారంభోత్సవానికి వచ్చారు. పేదల వైద్యం మీద ఉన్న శ్రద్ధ పేదల వైద్యం మీద లేదని మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి పలువురు పార్టీ నాయకులు సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈ చారిత్రాత్మక నగరానికి కేవలం ఒక ప్రయివేటు హాస్పిటల్ ప్రారంభోత్సవానికి వచ్చారు. పెద్దల వైద్యం మీద ఉన్న శ్రద్ధ పేదల వైద్యం మీద లేదన్నారు. అజంజాహి మిల్స్‌ను కాంగ్రెస్ మూసి వేస్తే టీడీపీ ప్రభుత్వం ఆ మిల్స్‌లోని మెషిన్స్‌ను కూడా అమ్ముకుంది కానీ కేసీఆర్ దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కును ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేశారు. 2100 పడకలతో వరంగల్‌లో 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని కేసీఆర్ నిర్మించ తలపెడితే... నిన్న సీఎం కేసీఆర్ కేవలం ఐదు నిమిషాలు చూసి అక్కడ పని చేస్తున్న కాంట్రాక్టర్లను బెదిరించడం లాంటి పనులు చేశారన్నారు. రేవంత్‌రెడ్డి కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. కనీసం అట్టి కలెక్టరేట్ ప్రజలను అన్ని రకాలుగా ఉపయోగపడుతుంది అని కలెక్టరేట్ గురించి చెప్పలేదన్నారు. 2020వ సంవత్సరంలో నగరం అతలాకుతలం అయితే కేటీఆర్ స్పందించి 25 కోట్లు ఇచ్చారు. సమ్మయ్య నగర్, టీవీటవర్ లాంటి పలు కాలనీలు వరదల్లో మునుగుతుంటే 75 కోట్లు నిధులు కేటాయించి ముంపు సమస్యను పరిష్కరించారు. 6వేల కోట్లు నగరాభివృద్ధికి కావాలని నిన్న ఇక్కడి ఎమ్మెల్యేలు, మంత్రులు ముఖ్యమంత్రికి చెప్పారు. నేను బహిరంగంగా సవాలు చేస్తున్నాను. గెలిచి 7 నెలలుఅయినా ఒక్క రూపాయి నగరానికి తీసుకురాలేదు. నిన్న అక్రమంగా మా విద్యార్థులను అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి కలెక్టరేట్‌లో కాకుండా ప్రయివేటు హాస్పిటల్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం బాగా లేదన్నారు. ఎంజీఎంలో కూడా అడుగు పెట్టలేదు. కానీ ప్రయివేటు హాస్పిటల్ ఓపెనింగ్‌కి మాత్రం వెళ్లారన్నారు. ధర్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హుటాహుటిన ఢిల్లీ నుండి వరంగల్‌కి వస్తే ఏదో జరుగుతంది అని అనుకున్నాము.. కానీ ఆయన వచ్చింది ఒక ప్రయివేటు హాస్పిటల్ ఓపెనింగ్‌కి మాత్రమే అన్నారు. టాక్స్‌టైల్ పార్కు కోసం ఆనాడు 1300 ఎకరాలు భూసేకరణ చేసాము 2022లో కేంద్రం 500 కోట్లు పీఎం మిత్ర పథకం క్రింద ఇస్తాము అన్నారు. ఆ డబ్బులు మా హయాంలోనే మంజూరు అయ్యాయి. కానీ విడుదల కాలేదు. వెంటనే అట్టి డబ్బుల విడుదలకు ప్రభుత్వం కృషి చేయాలి. టెక్స్‌టైల్ పార్కు చుట్టు పక్కల గ్రామాల వారికి 500 నుండి 600కోట్లు మౌళిక సదుపాయాల కోసం ఆనాడు కేటాయించాము. చింతలపల్లి నుండి 4 లైన్స్ రోడ్డును వెంటనే ప్రారంభించాలి. టెక్స్‌టైల్ పార్కులో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 100 గజాల చొప్పున ఆనాడు ఇప్పించాము. ఈ 100 గజాల రైతులకు డబుల్ బెడ్ రూమ్ ఒల్లు ఇస్తాము అని ప్రభుత్వం అన్నది. త్వరగా వారికి ఇల్లులు మంజూరి చేయాలన్నారు.

# ప్రజాపాలనలో అక్రమ అరెస్టులు న్యాయమా..?

**-నిరుద్యోగుల హామీలు నెరవేర్చకపోతే ఊరుకోం**

**-బిఆర్ఎస్ విద్యార్థి సంఘం కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్**

ప్రభాతవార్త-బాలసముద్రం:



ప్రజాపాలనలో అక్రమ అరెస్టులు ఎంత వరకు న్యాయమని బిఆర్ఎస్ విద్యార్థి సంఘం కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ అన్నారు. హనుమకొండ జిల్లాలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ అధ్యక్షతన బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పుకుంటూ, బిఆర్ఎస్‌వి విద్యార్థి నాయకులను అరెస్టు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన దాన్ని ఖండిస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్, గ్రూప్-2, గ్రూప్ -3 మూడు వేలకు ఉద్యోగాలు పెంచుతామన్న హామి ఏమైందని, నిరుద్యోగ సమస్యలు తుంగలో తొక్కినందుకు గాను ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని అంటే అక్రమంగా అరెస్టులు చేయడం ప్రాస్వామ్యానికి విరుద్ధమని, తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఏ విధంగా అయితే పోరాటం చేసామో అదే తరహాలో నిరుద్యోగ యువత తరుపున పోరాటం చేస్తామని, మరోవైపు విద్యా వ్యవస్థకు నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రైవేటు విద్యాసంస్థలు, ఫీజుల దోపిడికి పాల్పడుతున్నారని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. 7000 పైన ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని నిరుద్యోగులు నోటిఫికేషన్ లేక తీవ్ర మనోవేదన గురవుతున్నారని, నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయకపోవడంలో ఆంతర్యమేమిటన్నారు. గ్రూప్-1లో 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి క్యాబినేట్‌లోనే 25వేలతో మెగా డీఎస్సీ నిర్ణయం తీసుకొని నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు ఎక్కడున్నారని, జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు. యూనివర్సిటీలకు రెగ్యూలర్ వీసీలను నియమించాలని, నిరుద్యోగులను నమ్మించి గొంతు కోశారని మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా, నిరుద్యోగ వ్యతిరేకత ఎదుర్కోక తప్పదన్నారు. మీరిచ్చిన హామీలను నెరవేర్చమంటే ప్రశ్నించినటువంటి వారి గొంతును నొక్కుతూ, అక్రమ అరెస్టులు చేస్తూ విద్యార్థులను తీవ్రంగా వేధిస్తుంది. ఇప్పటికైనా స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మెల్యేలు, మంత్రులు నిరుద్యోగుల పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శించాలని ఉద్యోగ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు కంజర్ల మనోజ్‌కుమార్, అర్బన్ రూరల్ కోఆర్డినేటర్స్ లంక రాజ్‌గోపాల్, గండ్రకోట రాకేష్‌యాదవ్, పిల్లల నాగరాజ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, టీజేఎస్ఎఫ్ జిల్లా అద్యక్షుడు పబ్బోజు శ్రీకాంతచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐగా ప్రమోషన్ పొందిన సీనియర్ బాల్‌బ్యాట్మెంటన్‌కి సన్మానం

ప్రభాతవార్త- సుబేదారి:

ఎస్ఐగా ప్రమోషన్ పొందిన సీనియర్ బాల్‌బ్యాట్మెంటన్ క్రీడాకారుడు పిండి కొమురయ్యకు జేఎస్ఎస్ క్రీడాకారులు ఆదివారం శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. సీనియర్ క్రీడాకారులు భద్రయ్య, తిరుపతిరెడ్డి, ముత్తయ్య, పాషా, సంపత్, యాదగిరి, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.






## ఆత్మీయ స్నేహితుల కలయిక

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో ఆత్మీయ స్నేహితులు హృదయ పూర్వకంగా కలుసుకున్నారు. ఆదివారం మాజీ వార్డు సభ్యులు అలుగు సంపత్, గుండేటి శ్రీకాంత్, గుర్రాల రంజిత్ ఆధ్వరనంయలో ముల్కనూర్ జిల్లా ప్రజా పరిషత్ సెకండరి పాఠశాలలో 1994-1995 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన ఆత్మీయ స్నేహితులు ప్రైవేటు వేదికలో సరస్వతి మాతకు ఉపాధ్యాయుల చేత పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి గౌరవించారు. అనంతరం 30 ఏళ్ల క్రితం గత స్మృతులను గుర్తు చేసుకొని విద్యార్థులుగా మారిపోయి చిలిపిచేష్టలతో సంతోషంగా అహల్లాదకరంగా ఆటపాటలు ఆడి సంతోషంగా గడిపారు. భవిష్యత్తులో స్నేహితుల కుటుంబాలకు అండగా ఉంటామని, ఒకరికొకరు భరోసాతో హామీ ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధించిన ఉపాధ్యాయులతో పాటు దొంగల శ్రీనివాస్, మంచూరి శ్యాంసుందర్, ఉడుత శ్రీనివాస్, మూల రమేష్, హరికృష్ణ, రాజు, అప్పరి రాజు, రాజేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షపునీరు నిల్వ ఉంచకుండా చూడాలి

**-శానిటేషన్ ఇన్స్‌సెక్టర్ గంజి వెంకట్ రెడ్డి**

పరకాల, జూన్ 30,ప్రభాతవార్త

పరకాల మున్సిపల్ పరిధిలో వర్షం నీరు నిల్వ ఉండకుండా చూడాలని పారిశుద్ధ్య సిబ్బందికి మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ గంజి వెంకట్‌రెడ్డి సూచించారు ఆదివారం పట్టణంలోని 12వ వార్డులో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో పిచ్చి మొక్కలు, మురికి కాలువలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. వర్షాలతో చెత్త లేకుండా చూడాలని ఎక్కడైనా వర్షం నీరు ఆగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుండీలు, డ్రమ్ములు, పాత టైర్లలో నిల్వ నీరు ఉన్న నీరును తీసివేసి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లో రెండు రకాల చెత్తను తప్పనిసరిగా వేరు చేస్తేనే దాన్ని మళ్లీ ఉపయోగంలోకి తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెత్తను డ్రైనేజీ, మోరీ, బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాల భారిన పడతారని అన్నారు. పొడి చెత్తను మున్సిపల్ వాహనానికి అందిస్తే రిసైక్లింగ్ లేదా రియూజ్ చేసుకోవచ్చని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడడం వల్ల భూ కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని అన్నారు. మార్కెట్‌కు వెళ్లినప్పుడు ప్లాస్టిక్ కవర్లకు బదులు సంచులను వాడాలని ఇక నుంచి చెత్త వేరు చేసి ఇవ్వకపోతే జరిమాన విధిస్తామని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జావాన్ మహేష్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



# మైనర్లు వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులు

- వారి భద్రత తల్లిదండ్రుల బాధ్యతే
- వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి

వేములవాడ, ప్రభాతవార్త.

మైనర్లు వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, మైనర్ల బాధ్యత వారి తల్లిదండ్రులదేనని వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో మైనర్ డ్రైవింగ్ 102, విత్ ఔట్ డ్రైవింగ్ లైసెన్స్ 194, సెల్‌ఫోన్ డ్రైవ్ 156, విత్ ఔట్ నెంబర్ ప్లేట్ 241, డ్రంక్ అండ్ డ్రైవ్ 126, ఓపెన్ డ్రింకింగ్ 124, విత్ ఔట్ హెల్మెట్ 280 మొత్తం 1223 కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే ఇక నుంచి నడిపిన వారితోపాటు వాహన యాజమానులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.



అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోవడం, నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేయడం, సగం, సగం నెంబర్ ప్లేట్లు కలిగి ఉండటం, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలుంటాయని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపటం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్ట రిత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

## నేడు రైతులతో సమావేశం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు బంధు కార్యక్రమంపై రైతులతో సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు పథకంపై మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయగా, ఈ పథకం అమలుపై రైతులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయాధికారులు హాజరవుతున్నారని, కావునా రైతు సోదరులందరూ సోమవారం ఉదయం 10గంటలకు చందుర్తి రైతు వేదికలో ఏర్పాటు చేయనున్న సమావేశంలో పాల్గొని, రైతులు తమ అభిప్రాయాలను అధికారులకు తెలియజేయాలని అన్నారు.

## దుర్గామాత ఆలయంలో దొంగతనం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో మోత్కురావుపేట గ్రామానికి వెళ్లే రహదారిలో గల శ్రీ దుర్గామాత ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు ఆలయ తలుపులు పగలగొట్టి అమ్మవారి ముక్కు పుడక, పుస్తెలను దొంగిలించారు. అటవీ ప్రాంతానికి ఆలయం దగ్గర ఉండటంతో దొంగతనానికి పాల్పడ నట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని, దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ బృందాలతో గాలింపులు చేపట్టారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి, ప్రభాతవార్త.** సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం 46 మందికి 46లక్షల 5వేల 336 రూపాయల విలువజేసే కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణ మాఫీ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి కింద ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కింద 10లక్షల ఉచిత వైద్యం ఇస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు ప్రవేశ పెట్టి పేద ప్రజలను



ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, జడ్పిటిసి నాగం కుమార్, ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ అరుణ, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చందుర్తిలో క్రికెట్ అభిమానుల సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.



20-20 వరల్డ్ కప్‌లో భారత్ ఫైనల్‌లో ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సంబురాలు నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రధాన బస్టాండ్ కూడలి వద్ద నుంచి జాతీయ జెండాలతో జయహో భారత్ జయహో టీమ్ ఇండియా అంటూ యువకులు, క్రీడాకారులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, దేశ భక్తి చాటుకున్నారు. బస్టాండ్ చౌరస్తాలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ విదేశీ గడ్డపై విశ్వ విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు ఎండి. జాకీర్, వెంకి, యాకుబ్, కైర తిరుపతి, లింగం, పిట్టల బాబు, యువకులు హరి, రాంబాబు, సూర్య, సిరికొండ తిరుపతి, సిరి క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన కన్నాపూర్ విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి..

కరీంనగర్,ప్రభాత వార్త:

ఈ నెల 21 నుండి 23 వరకు జరిగిన జాతీయ స్థాయి తైకాండో చాంపియన్ షిప్ పోటీలు తమిళనాడు రాష్ట్రంలోని సెలాం జిల్లా కేంద్రంలోని మహాత్మానగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కన్నాపూర్ ప్రభుత్వ పాఠశాల,ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థులు అన్ని విభాగాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటి మెడల్స్ సాధించారని కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దాసరి అంజయ్య(జర్నలిస్టు) తెలిపారు. జూనియర్స్ విభాగంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు శ్రీరామచంద్ర కు రజత పతకం,బబ్బురి తిరుమల్ కుమార్,యండీఆసీయా,బబ్బురి అక్షితలకు కాంస్య పథకాలు సాధించారని,సీనియర్ విభాగంలో ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బావు హరి,బావు హరీష్ ఖేలో ఇండియాలో



మెడల్స్ సాధించారు. తైక్వాండోలో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయ మనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బావు సంపత్ యాదవ్, సీనియర్ క్రీడాకారులు రవిందర్ రెడ్డి ,అజయ్ పాల్గొన్నారు.

## ప్రధాని మన్ కి బాత్ వీక్షించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ఎన్నికైన తర్వాత మళ్లీ మన్ కి బాత్ కార్యక్రమం ద్వారా తన సందేహాన్ని అందించడం జరుగుతుందని, 10 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని విరామం లేకుండా ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని గీత విద్యాలయంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 1998-1999 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక మహదేవ్ పంక్షన్ హాల్‌లో ఏకమయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు కుటుంబ సభ్యులతో కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు. ముందుగా గీతా విద్యా సంస్థల కరస్పాండెంట్ ఆయా చితుల రాంప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పూర్వ విద్యార్థులందరూ అప్పటి ఉపాధ్యాయులను సన్మానించి, సత్కరించారు. పాఠశాలలో ఆనాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. ఒకరితో ఒకరు అప్యాయంగా పలకరించుకొని, అందరి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, భాను ప్రకాష్, విద్యార్థులు సిఐ (ఆర్) సంపత్ కుమార్, వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, లయన్స్ క్లబ్ వేములవాడ పట్టణ అధ్యక్షుడు కట్కం శ్రీనివాస్, కీర్తి కిషోర్ కుమార్, రైకన్నపేట క్రాంతి కుమార్, మల్యాల ఉపేందర్, పండుగ తిరుపతి, పిట్టల మధు, రాజేంద్ర ప్రసాద్, నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కనకయ్య, బండారి అనిల్ కుమార్, దైత సతీష్ కుమార్, సుమ, సంధ్య, వరలక్ష్మి, సునీత, పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులున్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్

జమ్మికుంట, ప్రభాత వార్త:

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి ఏర్పడిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని పురస్కరించుకోని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెంలో ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమాన్ని టివిలో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలో వాయువుకు వెలగట్టలేని, కొనలేనిదని ఏదైనా ఉందంటే అవి చెట్లేనని అన్నారు. వాటిని కాపాడడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, చెట్లను పెంచే బాధ్యత బిజెపి కార్యకర్తలుగా మనం ముందుండాలని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు యోగా పై భారత్ వైపు చూస్తున్నాయని, భారత్ లో నిరుద్యోగం లేకుండా మేకింగ్ ఇండియా పేరుతో ఉపాధి చూపిస్తూ వ్యర్థ పదార్థాలతో బయో టెక్నాలజీ వ్యవస్థను రూపొందించాలని భారత ప్రజలను ఉద్దేశించి భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధ్యక్షుడు పొనగంటి రవి, పిఇఆర్, నాయకులు కైలాసకోటి గణేష్, ఆకుల పోచయ్య, చంద మహేందర్, చిట్టి బుచ్చన్న, పొనగంటి ప్రశాంత్, మల్లయ్య, సిరియాల విజయ్, భువనగిరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## రోమాల లక్ష్మణ్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రోమాల లక్ష్మణ్ 19వ వర్ధంతి వేడుకలు, స్మారక అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూకలమర్రి గ్రామంలోని పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి వారికి క్యాష్ బహుమతి ప్రదానం చేశారు. కళాకారులను సన్మానించి డప్పు కళాకారులకు డప్పులను ప్రదానం చేశారు. వారు మాట్లాడుతూ... రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. తన తండ్రి ఆలోచనలను ముందుకు తీసుకుపోవడానికి ఫౌండేషన్ ఏర్పాటు చేసి వివిధ సేవా మార్పుల ద్వారా సేవ చేస్తున్న రోమాల ప్రవీణ్ అభినందించారు. ప్రభుత్వం తరపున ప్రజలకు సేవలు అందిస్తున్నప్పటికి వివిధ మార్గాల ద్వారా ఫౌండేషన్ సభ్యులు సేవ కార్యక్రమాలు కొనసాగించడం పట్ల అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రజా సంక్షేమం ధ్యేయంగా పని చేస్తుందన్నారు. దాంట్లో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించామని, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. గతం నుండి ఈ ప్రాంతంలో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో ఫౌండేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాల ద్వారా ముందుకు పోవాలని సూచించారు.



## కొండగట్టు ఘాట్ రోడ్డు లో 500 మొక్కలు నాటిన మెకానిక్

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఘాట్ రోడ్ నుంచి గుట్ట మీద వరకు ఇరువైపులా హుస్నాబాద్ కు చెందిన సత్యనారాయణ అనే సామాజిక సేవకుడు 500 మొక్కలను తన సొంత ఖర్చుతో నాటాడు. సత్యనారాయణ కరీంనగర్ ఆర్టీసీ వర్క్‌షాప్ సమీపంలో మెకానిక్ గా పనిచేస్తున్నాడు. గతంలో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం, శాతవాహన యూనివర్సిటీ, రైల్వే స్టేషన్, కోర్టు, స్మశాన వాటిక ఆవరణలో సుమారు 70 వేల మొక్కలు సొంత ఖర్చుతో నాటినట్లు ఆయన తెలిపారు. మొక్కలు నాటడం అందాల కోసం మాత్రమే కాదని, వీటివల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని, మనవాళ్ళకి అవసరమైన ఆక్సిజన్ కూడా ఉంటుందని తెలిపారు. సత్యనారాయణ చేపట్టిన పచ్చదనం కార్యక్రమాన్ని పలువురు ప్రశంసించారు.

## వడ్లు పట్టే మిషన్ గాలికి వదిలేసిన ఐకెపి సెంటర్ నిర్వాహకులు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామ అనుసంధానం అయినటువంటి సంద్రగిరిపల్లి త్రోవ పక్కన ఐకెపి సెంటర్ ప్రారంభించి రైతులకు వడ్లు అరబెట్టుకోని అమ్ముకోవడానికి ప్రారంభించిన ఐకెపి సెంటర్ లో వడ్లు పట్టడం కోసం మిషన్లు మండలం నుండి తీసుకోని వచ్చి మిషన్ తో పని అయిపోయిన తరువాత మళ్ళీ మండల ఐకెపి సెంటర్ కు తిరిగి పంపకుండా అక్కడే విడిచిపెట్టారు. మిషన్ వానకు తడిసి ఎండకు ఎండిన ఐకెపి సెంటర్ అయిపోయి నెలరోజులు గడిచిన పట్టించుకోని ఐకెపి నిర్వాహకులు గవర్నమెంట్ ఆస్తులు అంటే ఇంత నిర్లక్ష్యమా... అధికారులు వెంటనే స్పందించి చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పద్మశాలి సమాజ సేవా సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి సమాజ సేవా సంఘ ఎన్నికలు జరుపుకున్నారు. ఈ ఎన్నికల్లో భాగంగా గౌరవ అధ్యక్షులు దూస రాజేశం, అధ్యక్షులు బిల్ల మల్లేశం, ఉపాధ్యక్షులు భీమనాతిని రమేష్, ప్రధాన కార్యదర్శి మ్యాన కరుణాకర్, కోశాధికారి వాసాల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి సిరిపురం ఉపేందర్, కార్యవర్గ సభ్యులుగా వాసాల అశోక్, సామల రాజశేఖర్, మ్యాన రమేష్, స్వర్గం శ్రీశైలం, బిల్లా వెంకట నర్సయ్య, మహేశుని శ్రీధర్, బిల్లా రమేష్, బిల్లా చంద్రమౌళి లను ఎన్నుకున్నారు.

## రిటైర్‌మెంట్ పొందిన చైన్‌మెన్ కు సన్మానం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల తహశీల్దార్ కార్యాలయంలో చైన్‌మెన్ గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ ధర్వేశ్ రిటైర్‌మెంట్ పొందడంతో స్థానిక రైతు వేదికలో పదవి విరమణ ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్వేశ్ ను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల తహశీల్దార్ మునిందర్, డిప్యూటి తహశీల్దార్ నీతూ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, సర్వేయర్ మధుకర్, 4వ తరగతి ఉద్యోగ సంఘం ఉపాధ్యక్షులు ముజాహిద్ ఖాన్, నాయకులు ఉమ్మడి నారాయణ తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుబంధు పై అభిప్రాయాలు వెల్లడించిన రైతులు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా సహకార సంఘం డిప్యూటి రిజిస్ట్రార్ మనోజ్ కుమార్, ఆడిటర్ శ్రీనివాస్ లు ఆదివారం రైతు బంధు పథకం పై రైతులతో ముఖాముఖి జరిపిన చర్చల్లో రైతులు రకరకాలుగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. 10 ఎకరాల భూమి కలిగి వ్యవసాయం చేసుకొంటున్న రైతులకు ఇన్‌కం టాక్స్ తో సంబంధం లేకుండా ఎక్కువ మంది రైతుబంధు చెల్లించాలన్నారు. వ్యవసాయం చేసుకోని 10 ఎకరాల పై బడిన రైతుల నుండి కౌలు రైతుకు భరోసా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విండో డైరెక్టర్లు గెల్లు మల్లయ్య, సమ్మిరెడ్డి, చెక్కబండి శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డిలతో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రిటైర్‌మెంట్ పొందిన మల్యాల సింగిల్ విండో సీఈవో కు సన్మానం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల సింగిల్ విండో సీఈవో గా విధులు నిర్వహిస్తున్న మిట్టపల్లి గోవర్ధన్ పదవి విరమణ పొందారు. ఈ మేరకు ఆదివారం కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సంఘ పరిధిలోని రైతులకు గోవర్ధన్ మెరుగైన సేవలు అందించారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా గోవర్ధన్ కు విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి తో పాటు డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది శాలువాలు కప్పి బొకేలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మాజీ సర్పంచ్ సుదర్శన్, మల్యాల కేడిసిసి బ్యాంక్ మేనేజర్ జి. సంపత్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మల్లేశం, జూనియర్ ఇన్స్పెక్టర్ అశోక్, తక్కలపల్లి సీఈవో మనోజ్ కుమార్, నూకపల్లి సీఈవో అనిల్ రెడ్డి, డైరెక్టర్లు జగదీశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, అనంత రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, విజయనంద్, కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.



# బయ్యారానికి బందెల దొడ్డి కరువు

### -పట్టించుకొని అధికారులు

### -హరిగోస పడుతున్న రైతులు

*బయ్యారం,జూన్30,ప్రభాతవార్త*

మేజర్ గ్రామపంచాయతీ బయ్యారంలో ఉన్న బందెలదొడ్డిని తొలగించి బాలికల ఉన్నత పాఠశాలకు ఆ స్థలం కేటాయించి బిల్డింగ్ నిర్మాణం చేపట్టారు. అంతవరకు బాగానే ఉన్నా అధికారులు బందెలదొడ్డిని విస్మరించారు. రైతులు జూన్ మాసం నుండి ఖరీఫ్ జీసన్‌లో వరి, మొక్కజోన్న విత్తనాలు విత్తుకున్నారు. పశుపోషణ దారులు పశువులను మేతకు విడిచి వారు ఇంటి వద్దే ఉండడంతో పశువులు రైతుల పంటలను ద్వంసం చేస్తుండడంతో రైతులు పంటచేనును కాపాడుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. బయ్యారం, జగ్గుతండా జిపిలలో బందెలదొడ్డిలు లేకపోవడంతో పశువుల పెంపకం దారులు విచ్చలవిడిగా పశువులను బయటకు వదులుతున్నారు. పశువులతో పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని అలా రైతుల పంటలను నాశనం చేసే పశువులను బందెల దొడ్డిలో పెట్టడంతో అట్టి పశువుల యజమానులు గ్రామపంచాయతీకి నిర్ణీత సమయంలో రుసుం చెల్లించి తమ పశువులను విడిపించుకవెళ్లడం ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం కూడా సమకూరుతుంది. ఇప్పటికైనా అధికారులు చొరవచూపి బయ్యారం, జగ్గుతండాలో బందెలదొడ్డిలను ఏర్పాటు చేయాలని స్థానిక




రైతులు కోరుతున్నారు.

**-రైతు నామ బాబురావు:**



బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో బందెలదొడ్డి తొలగించి పది సంవత్సరాలు అయింది. ప్రతి ఖరీఫ్, రబీ పంటకాలంలో పశువులు పంటపొలాలకు నష్టం కల్గిస్తున్నాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు పంట పొలాలను కాపాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రైతురాజ్యం అంటున్నారే తప్పా రైతులను పట్టించుకునే నాథేడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.

# సివిల్ రైట్స్ డేను విస్మరించిన అధికారులపై చర్యలు చేపట్టాలి

*నల్లబెల్లి, జూన్ 30, ప్రభాతవార్త*

పౌరహక్కుల దినోత్సవాన్ని విస్మరించిన అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంటరానితనం అస్పృశ్యత పేదరిక నిర్మూళన కోసం రాజ్యాంగాన్ని రచించి ప్రతి పౌరునికి ఏయే హక్కులు ఉన్నాయో తెలియజేసినప్పటికి దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా బలహీన వర్గాల కాలనీలో ప్రతి నెల చివరి రోజు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించే విధంగా చట్టాలు చేపట్టినప్పటికి అధికారుల నిర్లక్ష్యంతో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించకపోవడం బాదాకరమన్నారు. గతంలో సైతం కొన్ని నెలలు ఇలా పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించకపోవడంతో వివిధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దాంతో మరికొన్ని నెలలు నిర్వహించిన అధికారులు ప్రస్తుతం గతంలో లాగా నిర్లక్ష్యంగా వ్యవహరించి పౌర హక్కుల దినోత్సవాన్ని విస్మరించడంపై ఆయన ఆవేదన



వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సంబందించిన హక్కులను ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన అధికారులు వారిపై చిన్న చూపు చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించకపోవడం బాదాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సివిల్స్ రైట్స్ డే నిర్వహించని అధికారులపై చర్యలు చేపట్టి ప్రతి నెల ఈ పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలలో వసతి లేక ఇబ్బందికి గురవుతున్న గోవులు

*తొర్రూరు,జూన్ 30,ప్రభాతవార్త,*

తొర్రూరు పట్టణ కేంద్రంలో గోశాలలో సరైన వసతులు లేక ఇబ్బందికి గురవుతున్న గోవులకు తగిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని గోశాల వ్యవస్థాపక మాజీ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి శ్రీనివాస్ అన్నారు.ఆదివారం పట్టణ కేంద్రంలోని స్థానిక గోశాలను సందర్శించి ఆయన విలేకరులతో మాట్లాడుతూ గోశాలలో ఉన్నటువంటి పశువులను ప్రస్తుతం ఉన్న నిర్వహణ కమిటీ పట్టించుకోకపోవడంతో పశువులు వ్యాధుల బారిన పడుతున్నాయి.వర్షాకాలంలో తడుస్తూ బురదలోని పడుకోవడంతో క్రిమి కీటకాలు వాలడం వలన పశువులు అనారోగ్యానికి గురై ఐదు పశువులు మరణించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా గోశాల అకౌంట్లో లక్షల రూపాయలు ఉన్నప్పటికీ వాటిని సంరక్షణ కోసం ఖర్చు చేయకపోవడం వాటిని సంరక్షణ కోసం ఖర్చు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.అదేవిధంగా గోశ్రాల పరిసరాలు మొత్తం అపరిశుభ్రంగా మారి గోవుల ప్రాణాలు తీస్తుంటే నిర్వాహకు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గోశాలలో



శాశ్వత షెడ్డు వేసి గోవుల రక్షణకు ఎప్పటికప్పుడు వెటర్నరీ డాక్టర్‌తో పరిక్షలు చేయించి వాటిని కాపాడాలని కోరారు.గోవుల రక్షణే ధ్యేంగా పనిచే యవలసిన గోషాల నిర్వాహకులు వాటికి రోజురోజుకూ నరకం చూపిస్తూ అరణ్య రోదన కు గురి చేస్తున్న నిర్వాకులకై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,గోషాల ను సీజ్ చేసి వాటిని సంరక్షించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గో ప్రేమికులు బంధు కుమార్,జాటోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడు మధుకు మాతృ వియోగం

### చీకుర్తి రాజమ్మకు నివాళులర్పించిన నాయకులు

### కుటుంబానికి అండగా ఉంటాం అధైర్య పడకండి

### జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గోవింద్ నాయక్

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

*వెంకటాపూర్, జూన్ 30, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు చీకుర్తి మధు మాతృమూర్తి చీకుర్తి రాజమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డిలు గ్రామానికి చేరుకొని రాజమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు చీకుర్తి మధుతో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారు మాట్లాడుతూ అధైర్య పడకండి తాము అండగా ఉంటామని వారు మనో ధైర్యాన్ని ఇచ్చారు. మృతురాలు రాజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ చింతిరెడ్డి ప్రసాద్ రెడ్డి, నాయకులు పోశాలు, గువ్వ వీరస్వామి, సోమిరెడ్డి, రవి, బాష బోయిన జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీటీసీలు జనగాం రవీందర్, దగ్గు



ప్రకార్ రావు, పోశాల అనిత వీరమల్లు, గొర్రె ఓదెలు, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ సాద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గెలుపు పట్ల సంబరాలు

*వెంకటాపురం(నూగూరు),జూన్30,ప్రభాతవార్త:*



ప్రపంచ కప్ టిట్వంటీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి క్రికెట్ అభిమానులు ర్యాలీ నిర్వహించి,బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. యవకులు రోడ్డుపై పైకి వచ్చి ర్యాలీలో ఇండియా ఇండియా,భారతమాతకీ జై అంటూ నినాదాలు చేస్తు కేరింతలు కోట్టి వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు జాతీయ జెండాలు పట్టుకోని నృత్యాలు చేశారు.ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఆటగాళ్ళ క్రీడాప్రతిభను ప్రశంశిస్తూ వారికి జేజేలు పలికారు ఈకార్య క్రమంలో క్రికెట్ అభిమానులు చిట్టెం సాయికృష్ణ,కోయ్యల నటరాజ్, సయ్యద్ అన్వర్,చిట్యాల సాగర్,నవీన్,చింతూరి రోహిత్, మనోహర్,బేతంచర్ల ప్రవీణ్,నాని,పండు తదితరులు పాల్గోన్నారు.

# ఎస్పై ఎం.కే బైగ్ పదవి విరమణ

*మహబూబాబాద్,జూన్30,ప్రభాతవార్త*



మహబూబాబాద్ ఎస్సై ఎం.కే బైగ్ ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమంలో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆయ నను శాలువాతో సత్కరించి జ్ఞాపి కను అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకొని ఉన్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్‌లో భూపాలపల్లికి సముచిత స్థానం

*భూపాలపల్లి, జూన్30, ప్రభాతవార్త*



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైంది. రాష్ట్ర కార్యవర్గంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన వారికి సముచిత స్థానం కల్పించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భూపాలపల్లి ఏరియాకు చెందిన పలువురికి కార్యవర్గంలో చోటు కల్పించారు. వైస్ ప్రసిడెంట్‌గా నల్లవెల్లి సదానందం, జాయింట్ సెక్రటరీగా రత్నం అవినాష్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వారణాసి గౌరిపతిశర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తుమ్మేటి రఘోత్తంరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బాషనపల్లి కుమారస్వామి, దేవరకొండ మధు, అన్నాడి మల్లారెడ్డిలకు అద్యక్షులు మిర్యాల రాజిరెడ్డి స్థానం కల్పించారు.

# ఎమ్మెల్యే దొంతిని కలిసిన ఎంఎస్‌పి-డీబీఆర్‌పీఎస్ నాయకులు

*నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త*

అమెరికా, కెనడా దేశాలలో నర్సంపేట కీర్తిని చాటిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఆదివారం ఎంఎస్‌పి-డీబీఆర్‌పీఎస్ ప్రతినిధి బృందం దొంతి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళితరన్న కల్లపల్లి ప్రణయ్‌మాదిగ, ప్రతినిధి బృందం గుంపుల మాలతి లత, మహాజన మహిళా సమైక్య టౌన్ అధ్యక్షురాలు సరోజన, రేణుక, బోయిని నారాయణ, మహాజన స్పెషలిస్ట్ పార్టీ నాయకులు గుండేటి వీరేశం, కుమ్మరికుంట్ల శ్రీకాంత్, దామెర సుధాకర్, బొంత బిక్షం, కందిక యాకయ్య, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే ధ్యేయం

## - మండల సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*రఘునాథపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :*

గ్రామాల అభివృద్ధే తన లక్ష్యమని, అన్ని గ్రామాల్లోనెలకొన్న సమస్యలను గుర్తించి గ్రామాలను అభివృద్ధి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ మేకల వరలక్ష్మీ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న లింక్‌రోడ్లు అభివృద్ధి లేదని, దీంతో పక్క గ్రామాలకు వెళ్లాలంటే ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని, అన్ని లింక్ రోడ్లను రెండుసంవత్సరాలలో పూర్తిచేసి ప్రజల కష్టాలను కడతేరుస్తానని అన్నారు. గబ్బెట, కోడూరు రామన్నగూడెం నుంచి పాలకుర్తికి వెళ్లే రోడ్డును అభివృద్ధి చేసి కోడూరు నుంచి చీటూరుకు వెళ్లే వాగుపై బ్రిడ్జి నిర్మిస్తానని హామీ ఇచ్చారు. విద్య, వైద్యం అందించే విషయంలో అధికారులు అంకితభావంతో పనిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. దేవాదుల ద్వారా వ్యవసాయ సాగుకు నీరందించి తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తానని అన్నారు. మండలకేంద్రంలో ప్రభుత్వం జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు పట్టణాలకు వెళ్లి విద్యను అభ్యసించాల్సి వస్తుందని, నాయకులు తన దృష్టికి తీసుకొచ్చారని, త్వరలోనే కళాశాలను నిర్మిస్తానని అన్నారు. గత ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన గ్రామ పంచాయ తీలకు సరిపడా నిధులు ఇవ్వకపోవడంతో పంచాయతీలు అభి వృద్ధి చెందలేదని, వాటి అభివృద్ధికి ప్రతీ గ్రామ పంచాయతీకి రూ.8లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మధ్యాహ్నం భోజనంలో ప్రామాణాలు పాటించాలని సూచించారు. అంతకుముందు మండలపరిషత్ కార్యాల



యానికి నూతనంగా ఏర్పాటుచేసిన గేటును ఆయన ప్రారంభించి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు వైస్ ఎంపీపీ రంగమ్మ, ఎంపీటీసీలు శాగ నాగరాజు, కేమడి రమ్య-రాజు, అల్లిబిల్లి క్రిష్ణ, భిక్షపతినాయక్, రచ్చసోమనాథం, సుల్తాన్ దేవారెడ్డి, పేర్నె ఉషారవి, నాయకులు గంగిడి నర్సింహారెడినడ, మేకల నరేందర్, కోళ్లరవిగౌడ్, నీలం యువరాజ్, తాటికొండ వెంకటేష్‌యాదవ్, గొరిగెరవి, గాదె మహేందర్‌రెడ్డి, ఈశ్వరయ్య, రాజ్‌కుమార్, మాజీసర్పంచ్‌లు, నాయకులు, మహిళలు, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్ పార్క్ సమగ్ర అభివృద్ధికి చర్యలు

**-స్థానికులకే ఉపాధి అవకాశాలు**

**-భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు**

**-ఆ గ్రామాలన్నీ కలిపి పట్టణంగా ఏర్పాటు చేస్తాం**

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*పరకాల, జూన్ 30, ప్రభాతవార్త*

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆదివారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిని టెక్స్‌టైల్స్ పార్క్‌లో పర్యటించాలని కోరగా శనివారం వరంగల్ నగరానికి వచ్చిన సందర్భంగా పార్కును సందర్శించి ఆయా కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారన్నారు. టెక్స్‌టైల్ పార్క్ పనులను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లలని సీఎం సూచించినట్లు పేర్కొన్నారు. భూ నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. 1200 మంది భూ నిర్వాసితులు



ఉన్నారని, నిర్వాసిత పునరావాస ప్రాంతాలను కలిపి ఒక మోడల్ పట్టణంగా ఏర్పాటు చేస్తామని ప్రకాష్ రెడ్డి చెప్పారు. ఉద్యోగాలలో స్థానికులకే ఆవకాశం కల్పిస్తా మన్నారు. మహిళలకు 80శాతం అవకాశం ఉంటుందన్నారు. అత్యు త్తమ పత్తి పండిస్తున్న ప్రాంతంలో యంగ్ వన్ కంపెనీ వస్త్ర పరిశ్రమ మరో ఏడాదిలో పనులు పూర్తవుతాయని తెలిపారు. కైటెక్స్, టైల్ పార్క్‌లో పనిచేసే కార్మికులకు అక్కడే నివాసాలు, ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేస్తామని రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ తక్కళ్లపల్లి స్వర్ణలత, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి పాడి కల్పనాదేవి, పట్టణ, పరకాల, నడికూడ మండల అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్, బుర్ర దేవేందర్ గౌడ్, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు సన్మానం

**మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు జిల్లా అధ్యక్షులు**

**శాలువాలతో పాటు బొకే తో సన్మానించిన పోలురాజు**

**కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్‌లను**

**సిపిఎస్ రద్దు, ఇతర సమస్య పరిష్కారం కోరడం**

**హర్షణీయం**

**టీఎన్జీవోస్ ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు పోలు రాజు**

*ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :*

కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, ఆదాయ పన్ను పరిమితిని రూ. 2 లక్షల 50 వేల నుండి రూ. 10 లక్షల వరకు పెంచాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కె. నిర్మల సీతారామన్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌లను టీఎన్జీవోస్ కేంద్ర అధ్యక్షులు మారం జగదీశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్, సత్యనారాయణ గౌడ్, అసోసియేట్ మరియు 4వ తరగతి ఉద్యోగస్తుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్‌లు కలిసి ఓపిఎస్ తో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ నాయకులు హైదరాబాద్‌లోని టీఎన్జీవోస్ కార్యాలయ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, బొకే లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలు రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఢిల్లీ వరకు వెళ్లి కేంద్ర మంత్రులను కలువడం ఉద్యోగుల పట్ల వారికున్న ప్రేమకు అద్దం పుడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 7,500 మంది ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చిన మేమున్నామంటూ వారికి చేయూతనందిస్తున్నారని తెలిపారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు రాష్ట్ర కమిటీ పూర్తిస్థాయిలో పనిచేయడం వల్లనే ఈ రోజు రాష్ట్రంలో ఉద్యోగులు ప్రశాంతంగా ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు తో పాటు టీఎన్జీవోస్ నాయకులు ఎస్. బలరాం, వెంకటరమణ, వెంకట కిషోర్, రాజ్ కుమార్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటి ఎన్నిక

*నడికూడ, ప్రభాతవార్త:*



నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటిని రాష్ట్ర కార్యదర్శి నడికూడ మండల ఇంచార్జ్ ఏకు శంకర్ ప్రక టించారు. గ్రామ అద్యక్షుడిగా కంటాత్మకూర్ భాస్కర్ మాదిగ, అధికార ప్రతి నిదిగా కంటాత్మకూర్ అనిల్, ఉపాద్యక్షుడుగా మంతపురి బాబు, ప్రధాన కార్యదర్శిగా కన్నూరు అన్వేష్ మాదిగ, ప్రచార కార్యదర్శి చెరిపల్లి సుధాకర్ మాదిగ. గౌరవ సలహాదారు కుమ్మరి నరేష్ మాదిగ మరియు మిగతా సభ్యులను ఎన్నుకున్నట్టు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

*నెక్కొండ, జూన్ 30, ప్రభాతవార్త*



మండలంలోని సాయిరెడ్డిపల్లె గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు పనులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల శ్రీపాల్‌రెడ్డి, కుసుమ చెన్న కేశవులు, చల్ల పాపిరెడ్డి, లావుడియా తిరుమల్, ఈదునూరి సాయికృష్ణ, ఈదునూరి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ(డబ్ల్యూ) అధ్యక్షులు బోడ శ్రీకాంత్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు బిచ్చునాయక్, ఎంపిటిసి వినయ్ కుమారి– శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పోనుగోటి నరేష్, సీనియర్ నాయకులు ఓరుగంటి రాములు, సంజీవరెడ్డి, పెండ్లి రవి, బానోతు రవికుమార్, యాకయ్య, కమలాకర్‌రావు, సూర్య, చిన్న వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై మీడియా ప్రతినిధులకు అవగాహన సదస్సు

*వరంగల్, ప్రభాతవార్త:*

జూలై 1 నుండి దేశవ్యాప్తంగా అమలుకానున్న నూతన నేర, న్యాయ చట్టలపై వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న మీడియా ప్రతినిధులకు మరింత అవగాహన కల్పించడం కోసం సోమవారం ఉదయం 11 గంటలకు వరంగల్ పోలీస్ కమీషనరేట్ అంబర్ కిషోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నామని, ఈ సమా వేశానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సాధరంగా ఆహ్వా నిస్తున్నామని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మీడియా ప్రతి నిధులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయగలరని పోలీస్ కమీషనర్ మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

# దిగ్విజయంగా పూర్తిచేసుకున్న 365రోజుల నిత్య ఉచిత అల్పాహార వితరణ

**- కోఆర్డినేటర్ జైన రమేష్‌కు అభినందన**

*జనగామ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త :*

లయన్స్ అంతర్జాతీయ సంస్థ జిల్లా 320ఎఫ్ రీజియన్ 6, 7 జనగామ ఆధ్వర్యంలోఓ మాత శిశు సంక్షేమ కేంద్రం చంపక్‌హాల్స్‌లో నిర్వహిస్తున్న నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం ఆదివారం తో 365రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకుంది. ఈ ముగింపు కార్యక్రమాన్ని మాత శిశు సంక్షేమ కేంద్రంలో ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే, లయన్ డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని జనగామ మాత శిశు సంక్షేమ కేంద్రం నందు ఏర్పాటు చేయడం, అవసరార్థులకు అల్పాహారం అందించడం ఒక గొప్ప కార్యక్రమం అని, ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యక్రమం కోఆర్డినేటర్ జైన రమేష్‌ను అభినందించారు. ఏదైనా ఒక కార్యక్రమం చేయాలంటే ఒక పట్టుదల కావాలని, ఆ పట్టుదలతో 365రోజులు నిర్విరామంగా దాతల సహకారంతో చేయడం అనేది చాలా గొప్ప విషయం అని, ఇలాంటి కార్యక్రమాన్ని జైన రమేష్ నిర్వహించి వారి కార్యదీక్షతను చాటుకున్నారన్నారు. కార్యక్రమానికి సహకరించిన దాతలను జోన్‌చైర్మన్‌లను బంధుమిత్రులను, లయన్ సభ్యులను వారు



కొనియాడారు. అనంతరం వారిని సత్కరించారు. ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు కూడా నిర్వహించి లయన్స్‌క్లబ్ యొక్క ఆశయాలను కొనసాగించాలని కోరారు. దానికి ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సుమారు 16.50లక్షల ఖర్చుతో లక్షకు పైగా అవసరార్థులను ఆదుకున్నారంటే అతిశయోక్తి కాదని, ఈకార్యక్రమాన్ని ఇక్కడ ప్రారంభించిన జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావును వారు అభినందించారు. కార్యక్రమం కోఆర్డినేటర్ జైన రమేష్‌ను గజమాల, శాలువా, మెమెంటోలతో సత్కరించారు.

**-దాతల సహకారంతో కార్యక్రమం దిగ్విజయం చేయగలిగా..: జైన రమేష్**

కార్యక్రమానికి సహకరించిన ప్రతీ ఒక్క దాతల సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయం చేయగలిగానని జైన రమేష్ తెలిపారు. కార్యక్రమానికి పిలువగానే ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియచేశారు. ఇటువంటి చక్కటి కార్యక్రమాన్ని తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన గవర్నర్ వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే సహకరించిన ప్రతీ ఒక్క దాతలు అందరికి వందనాలు తెలియచేశారు. రీజియన్ చైర్మన్‌లు, జోన్‌చైర్మన్‌లు, క్లబ్‌కార్యదర్శి అధ్యక్ష, కోశాధికారులు, బంధు మిత్రుల కుటుంబ సభ్యుల అందరి సహకారంతోనే ఈకార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలిగానని తెలిపారు. ఈకార్యక్రమంలో జనగామ నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వివిధ దేశాల నుంచి కాకినాడ, రాజమండ్రి, అన్నవరం, అమెరికా, కాశ్మీర్, శ్రీనగర్ నుంచి హైదరాబాద్‌నుంచి వివిధ ప్రాంతాల నుంచి దాతల సహకారంతో ఈకార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలిగానన్నారు. రాబోయే కాలంలో కూడా ఇలాంటి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని రమేష్ తెలియచేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులతోపాటు తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నాపరశురాములు, రీజియన్ చైర్మన్లు కదిరి రాజశేఖర్, రాపాక విజయ్, జోన్‌చైర్మన్‌లు పప్పు వెంకట్‌రెడ్డి, తీగల సిద్దిమల్లయ్య, ఎల్లికట్టు నరేందర్, నంగునూరు రవీందర్, ఆమంచ మధుసూదన్, వివిధ క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, క్యాబినెట్ సభ్యులు పాల్గొన్నారు.

## విత్తనాలు వేసుకున్న సీలింగ్ భూమి బాధితులు

*చిల్పూర్, జూన్ 30 ప్రభాతవార్త :*



ఎట్టకేలకు సీలింగ్ భూమి బాధితులు వారి పంటపొలాల్లో అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం విత్తనాలు వేసుకున్నారు. చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన చేరాల పోషయ్య కుటుంబానికి 1990లో కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే నంబర్ 63,69లలో నిరుపేదలకు 40మందికి ఒక్కొక్కరికి ఒక ఎకరం చొప్పున పట్టాలు ఇచ్చారని, కొన్నిసంవత్సరాలు కాస్తు చేసి పొట్టతిప్పలుకోసం బతకడానికి వేరే ఊరికి వెళ్లితే చేరాలు కుటుంబానికి తెలియకుండా సంతకాలు ఫోర్జరీచేసి పట్టాలు మార్పించి అమ్ముకున్నారన్నారు. ఈవిషయమై కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ గ్రామసర్పంచ్, పెద్దమనుషుల చుట్టూ తిరగగా వారికి వారం రోజుల క్రితం ఆర్డీవో, తహసీల్దార్ పంట పొలాలను సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారి పట్టా భూములలో వారిని విత్తనాలు వేసుకోమని చెప్పడం జరిగిందన్నారు. దీంతో బాధిత రైతులు ఆదివారం విత్తనాలు వేసుకున్నామన్నారు. కాగా, తమకు గ్రామప్రజలు, పెద్దలు, యూత్‌నాయకులు అండగా ఉండాలని సదరు సీలింగ్ భూమి బాధిత రైతులు కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*చిల్పూర్, జూన్ 30 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో పదవ తరగతి వరకు చదువుకున్న 2013–14బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈసందర్భంగా పదిసంవత్సరాల తరువాత కలుసుకున్న వారు వారి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులకు మర్యాదపూర్వకంగా శాలువాలతో సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జ్యోతి, భాగ్యవతి, సుచరిత, కిషన్‌రెడ్డి, సుగుణాకర్‌రెడ్డి, కళ్యాణి, దిలీప్ హాజరుకాగా, కార్యక్రమంలో కర్ణాకర్, ప్రవీణ్, సాంబరాజ్, నవీన్, రాజేష్, యాదగిరి, తిరుపతి, రంజిత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారుడిపై దాడిచేసిన హెచ్‌పీ పెట్రోల్‌బంక్ యజమాని

*రఘునాథపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :*




రఘునాథపల్లి మండలకేంద్రంలోని హైదరాబాద్ వైపు వెళ్లే దారిలోగల హెచ్‌పీ పెట్రోల్ పంపులో మండలకేంద్రానికి చెందిన గండికోట శేఖర్ అనే వ్యక్తి తన ట్రాక్టర్‌ను తీసుకొని డీజిల్‌కోసం వెళ్లి రూ.500 డీజిల్ కొట్టించాడని తెలిపారు. ఐతే తన వద్ద ఉన్న రూ.500 నోటును తీసి బంక్‌వద్ద పనిచేసే వారికి ఇవ్వగా నోటుపై నూనె మరకలు అంటి ఉండడంతో అందుకువారు నిరాకరించరాని, దీంతో శేఖర్‌కు బంక్‌లో పనిచేసే వారికి మధ్య కొంత వాగ్వాదం చోటుచేసుకుందన్నారు. దీంతో శేఖర్ తన బంధువుకు ఫోన్‌చేసి విషయం చెప్పగా అతను వెంటనే వచ్చి రూ.500 ఫోన్‌పే ద్వారా పేమెంట్ చేయడం జరిగిందన్నారు. అయినా కూడా గొడవ సద్దుమణగకపోవడంతో అప్పటికీ అంతా గమనిస్తున్న బంకు



యజమాని అక్కడికి వచ్చి శేఖర్‌పై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ట్రాక్టర్ పైకి ఎక్కి అతడిపై దాడిచేయడం జరిగిందని, దీంతోవిషయం తెలుసుకున్న శేఖర్ బంధువులు అక్కడికి చేరుకుని బంకువద్ద ఆందోళన చేపట్టారు. బంకు యజమాని చేసేదేమీ లేక పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు అక్కడి చేరుకుని గొడవ సద్దుమణిగేలా చేసి వారిని పంపించారు. కాగా, బంకులో ఉన్న సీసీటీవీ పుటేజీ ఆధారంగా దాడి ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే గతంలో కూడా బంకు యజమాని వేరొకరిపై ఇలాగేదాడికి పాల్పడినట్లు సమాచారం. ఐతే హెచ్‌పీ పెట్రోల్ బంక్ యజమాని రిటైర్డు పోలీసు ఉన్నత ఉద్యోగి కావడంతోనే కస్టమర్ల పట్ల దురుసుతనంతో ఇలా దాడులకు పాల్పడుతున్నట్లు బాధితుడు ఆరోపించడం గమనార్హం. కాగా, పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## టి20 క్రికెట్ వరల్డ్‌కప్‌లో ఘనవిజయం పట్ల సంబరాలు

*జనగామ టౌన్, జూన్ 28 ప్రభాతవార్త :*



టీ20 క్రికెట్ వరల్డ్‌కప్‌లో సౌతాఫ్రికాపై భారత్ ఘనవిజయం సాధించడంపట్ల జనగామ జిల్లాకేంద్రంలో శనివారం రాత్రి యువత సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని యువత టి20 వరల్డ్‌కప్‌లో అనూహ్యంగా ఉత్కంఠ పోరులో సౌతాఫ్రికాపై గెలుపుసాధించడంతో భారత క్రికెట్ అభిమానులు, యువత సంతోషంగా జాతీయజెండాను చేతపట్టుకుని జనగామ బస్టాండ్ చౌరస్తా నుంచి నెహ్రూపార్కు మీదుగా గణేష్‌గుడి ముందునుంచి రైల్వేస్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జైభారత్, వందేమాతరం అంటూ స్లోగన్స్ ఇస్తూ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సాయి, రాజేష్‌రెడినడ, అసద్, రిజ్వాన్, మోయిస్, బసీద్, పజల్,రహీం, చందు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వాకర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

*జనగామ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మ కుంట ప్రాంతంలో ఏర్పాటుచేసిన వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీకి ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్‌గా బత్తిని చుక్కయ్య పాల్గొనగా ఎన్నికల్లో పానుగంటి శ్రీనివాస్, బైరు వెంకటేశ్వర్లు మధ్య ఎన్నికలు నిర్వహించగా ఈ ఎన్నికల్లో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బైరి వెంకటేశ్వర్లు ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా సిద్దం శివకుమార్‌లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బొల్లంపల్లి నాగేందర్, బోయినిరాజు, బొల్లంపల్లి మహేందర్, చెంచారపు బుచ్చిరెడ్డి, మేడశ్రీను, వెంకటేష్, సంపత్, తిప్పారపు ఆనంద్, గజ్జెల నర్సిరెడ్డి, తీగల సిద్దుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*జనగామ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ హైస్కూల్‌కు చెందిన 1994–95బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 30సంవత్సరాల తరువాత కలుసుకున్న వారు వారి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులకు మర్యాదపూర్వకంగా శాలువాలతో సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, రేణుక హాజరుకాగా, కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు గొట్టం రజిత, అరుణ, జ్యోతి, మంజుల, రమ, మాధవి,కౌసల్య, సరోజిని, పెద్దోజు జగదీష్, ఆరుట్ల భగవాన్, అనిల్, సంపత్, శ్రీను, డాక్టర్‌భాస్కర్, నరేందర్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో మాధవరెడ్డికి చోటుకల్పించాలి

నర్సంపేట,జూన్ 30, ప్రభాతవార్త



క్రమశిక్షణకు నియమ నిబంధనలకు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ప్రజల మనసును దోచిన రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించాలని మండలంలోని ముగ్ధుంపురం ఎంపిటిసి చీకటి స్వరూప ఒదయ్యగౌడ్ కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎప్పుడు పోటీచేసిన గెలుపొందే సత్తా ఉన్న మాధవరెడ్డి పొత్తులో భాగంగా తన సీటును త్యాగం చేసి అప్పటి కంబంపాటి లక్ష్మారెడ్డిని గెలిపించాడన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకపోయినా ప్రజల మద్దతుతో ఇండిపెండెంట్‌గా గెలుపొంది తిరిగి తన మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలో చేరిన ఘనత మాధవరెడ్డిదన్నారు. ఇండిపెండెంట్‌గా గెలిచిన మాధవరెడ్డిని పార్టీలోకి రప్పించుకోవడానికి కేసిఆర్, కేటీఆర్, హరీష్‌రావులు ఎన్నో ప్రలోభాలు పెట్టినప్పటికి మంత్రి పదవి ఇస్తానని ఆశ చూపినప్పటికి కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న ప్రేమ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఉన్న అభిమానంతో కన్నతల్లి లాంటి పార్టీలోనే చేరాడన్నారు. అవకాశ రాజకీయాల కోసం పార్టీ పదవులు, మంత్రి పదవుల కోసం లాలూచి పడే నేటి రోజుల్లో మాధవరెడ్డి అలాంటి ప్రలోభాలకు లొంగకుండా నికార్సయిన కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఉంటున్నారన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా అధికారంలో లేకున్నా లోకల్ బడీ ఎన్నికల్లో నర్సంపేట గడ్డమీద కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను గెలుపొందించుకున్నాడన్నారు. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా ప్రలోభాలకు గురి చేసిన పార్టీ మారని గొప్ప వ్యక్తి అన్నారు. ఇటీవల జరిగిన ఎంపి ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో అగ్ర భాగానా నిలిచాడన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులలో సీనియర్ నాయకుడిగా పేరున్న మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

## శివ శర్మకు తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం

దుగ్గొండి, జూన్ 30, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ కడివెండి శివకుమార్‌కు తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్‌లో సాహితి వేధిక పురోహిత జ్యోతిష్య రంగంలో మాజీ ప్రధాని భారతరత్న పీ.వీ నర్సింహారావు జయంతి ఉత్సవాల సందర్భంగా అందజేశారన్నారు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మండల ప్రజలు అధికారులు ప్రజాప్రతినిదులు అభినందనలు తెలిపారు.

## పెద్దికి కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయాలు అవసరమా...?

నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త

ప్రజల విశ్వాసం కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయాలు అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నర్సంపేట సొసైటి మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవి అన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల విశ్వాసం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో 39 మంది ఎమ్మెల్యేలకే పరిమితం అయిందని తన సొంత పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోలేని కేసిఆర్ ఫామ్ హౌజ్‌లో మీటింగ్ పెడితే ఎంత మందికి హాజరయ్యారో పెద్ది తెలియదా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పూర్తి స్థాయిలో మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతు ఉంటేనే ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న విషయం పెద్ది సుదర్శన్‌రెడ్డికి తెలియక పోవడం విడ్డూరమన్నారు. రాభోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేలల్లో మిగిలేది ముగ్గురే అని పెద్ది గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకోవాలన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు

నెక్కొండ, జూన్ 30, ప్రభాతవార్త

మండలంలోని పత్తిపాక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ విద్యుత్ స్థంబం ప్రమాధ బరితంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెక్కొండకి చెందిన ఈదునూరి ప్రభాకర్ అనే రైతు పొలంలో ప్రమాద భరితంగా విద్యుత్ స్థంబం ఉందని విద్యుత్ అధికారులు నూతన స్థంబాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక రైతులు కోరారు.



## 12వ వార్డులో పారిశుద్ధ్య పనులు

నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త



పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్(12వ వార్డు)లో స్థానిక కౌన్సిలర్ మహమ్మద్ పాషా ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. శనివారం కురిసిన వర్షానికి కాలువల్లో పిచ్చి మొక్కలు ఉండడంతో చెత్తతో బ్లాక్ అయి రోడ్డు మీదకి నీళ్లు రావడంతో కౌన్సిలర్ జేసీబీతో తొలగించి క్లియర్ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, సానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్ కాట శ్రీనివాస్, ఎన్టీఆర్‌నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సేవలందించిన వారిని మరిచిపోరు

దుగ్గొండి, జూన్ 30, ప్రభాతవార్త



సేవలందించిన వారిని ఎప్పుడు మరిచిపోరని ప్రధానోపాధ్యాయులు పెంచాల స్వామి అన్నారు. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్ ఉపాధ్యాయులు మొగిళి, రాజేష్, సౌజన్య ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. ఆదివారం ఘనంగా శాలువాలు, మెమోంటోలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పటికి మదిలో ఉంచుకుంటారన్నారు. ఉపాధ్యాయులు ప్రకాష్, రాజు, కల్పన, శ్రీవాణి, భద్రయ్య, రాంబాబు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలతో సహా తల్లి అదృశ్యం

చెన్నారావుపేట, జూన్ 30, ప్రభాతవార్త



పిల్లలతో సహా తల్లి కనిపించకుండా పోయిన సంఘటన మండలంలోని జోజిపేట నారాయణతండా గ్రామంలో నెల కొంది. గ్రామానికి చెందిన బానోతు శైలజ ఈ నెల 29 ఉదయం భర్త సుధాకర్‌తో గొడవపడిందన్నారు. అనంతరం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇద్దరు పిల్లలు వర్షిత, అభినేష్‌ను తీసుకొని కనిపించకుండా పోయిందన్నారు. పలు చోట్ల వెతికినా ఎలాంటి సమాచారం లభించలేదన్నారు. కాగా మహిళా తండ్రి గుగులోతు రాంజా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## రైతు భరోసా అభిప్రాయాల సేకరణ

దుగ్గొండి, జూన్ 30, ప్రభాతవార్త



మండలంలోని మందపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జేడీఏ ఉషాదయాల్ మాట్లాడుతూ రైతు భరోసా అభిప్రాయ సేకరణ రైతుల నుండి సమాచారం సేకరించారు. మీరు చెప్పిన సమాదానంను ప్రభుత్వానికి మినిట్స్ పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారి సారంగం, వైస్ చైర్మన్ సింగతి కార్తిక్, డైరెక్టర్లు సద్ది ఐల్‌రెడ్డి, మల్లారెడ్డి, మొగిళి, రజిత, జ్యోతి, సాయికుమార్, రాజు, రాణి, సీవో రాజు, సిబ్బంది రంగు వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, జూన్ 30, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బండారి లక్ష్మణ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. మృతుడి కుటుంబానికి భార్య కవిత, కుమార్తెలు సాహిత్య, సహస్ర, కుమారుడు సాత్విక్, గిర్నిబావి చైతన్య హైస్కూల్ విద్యార్థులు 2000-2001 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 63మంది స్నేహితులు కలిసి చేయి చేయి కలిపి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసి బ్యాంకులో పిల్లల పేరుపై ఫిక్స్‌డు డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దుగ్గొండి, జూన్ 30, ప్రభాతవార్త

మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కారోబార్ ముస్కు రాజు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపుల సిబ్బంది డ్రైనేజీ కాల్వలలో రోడ్లుపై ఉన్న నీరు నిల్వ ఉన్న చోట బురదగా ఉన్న చోట బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రవి, పోశాలు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

-అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే జిఎస్సార్

డాక్టర్ ఏకు నవీన్



టేకుమట్ల, జూన్ 30, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడే కాదని అందరు వాడని భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు. హనుమకొండ లావణ్య పిల్లల ఆసుపత్రి వైద్యులు ఏకు నవీన్ ఆదివారం అన్నారు. లావణ్య పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఏకు నవీన్ వారి తండ్రి కీర్తిశేషులు ఏకు మల్లేష్ జ్ఞాపకార్థం టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు. లావణ్య పిల్లల ఆసుపత్రి వైద్యులు ఏకు నవీన్ రిబ్బన్ కట్ చేసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వార మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన చిన్న వయసులోనే అనేక ఆటుపోటులను ఎదుర్కొంటూ విద్యను అభ్యసించాడని, ఆయన ఆశయాలను ఆలోచనలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని వారు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల భాగంగానే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు ఆయన ఆదర్శంగా తీసుకోవాలని, అంటరాని కులంలో పుట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అత్యున్నత పదవులను అదిరోహించి ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారని వారు కొనియాడారు. రాజ్యాంగంలో కల్పించిన ఆర్టికల్ 3 ద్వారా చిన్న రాష్ట్రాల విభజన ఏర్పడిందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు పేర్కొన్నారు. డాక్టర్ ఏకు నవీన్ భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్ వినియోగించుకొని డాక్టర్ గా ఎందరో పేద ప్రజలకు తమ సేవలు అందిస్తున్నారని, డాక్టర్ నవీన్ తన తండ్రి ఏక్కు మల్లేష్ జ్ఞాపకార్థం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి ఆవిష్కరించడం గర్వించదగ్గ విషయమని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి బొచ్చు జితేందర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారేపల్లి కొమురయ్య, బిఎస్.పి మండల అధ్యక్షులు సంగి రవి, టేకుమట్ల తాజా మాజీ సర్పంచ్ పొలాల సర్వోత్తం రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య, అంబదుకు యువజన సంఘం జిల్లా మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# హామీల అమలుకై ఎదురు చూపులు

-రేషన్ కార్డులు,ఇతర పథకాలు

-రైతు భరోసాపై రైతుల ఆశలు

-నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు

పరకాల-ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రజలు గంపెడు ఆశలతో ఉన్నారు.ముఖ్యంగా ఆరు గ్యారెంటీలపై ప్రజలు ఎదురుచూస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టారు.పథకాల అమలుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.గత డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మొదట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించింది.అలాగే ఆరోగ్య శ్రీ కింద చికిత్సకు రూ.10లక్షలకు పెంచింది.దాంతో రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు అమలు చేసింది.అయితే రూ.500లకే గ్యాస్,200 యూనిట్ల లోపు కరెంటు అర్హులందరికీ అందలేదు.వీటి అమలు మొదట్లోనే ఎన్నికల కోడ్ రావడంతో ఇవి పూర్తిస్థాయిలో అమలు కాలేదు.గ్రామాల్లో కొందరికి మాత్రమే అమలు అయ్యాయి.చాలా మందికి మంజూరు కాలేదు.దాంతో వీటికోసం ప్రస్తుతం అర్హులందరూ ఎదురుచూస్తున్నారు.తమకు కూడా కచ్చితంగా రూ.500లకే గ్యాస్, ఉచిత కరెంటు అమలు చేయాలని కోరుతున్నారు.ఇవి ఇలా ఉంటే ఆరు గ్యారంటీల్లో ముఖ్యమైనది మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వడం,18ఏండ్లు నిండిన మహిళలకు రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది.ఈ పథకం అమలు కోసం కూడా మహిళలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**కొత్త రేషన్ కార్డులు...**

కాంగ్రెస్ ప్రధానంగా ఎన్నికల్లో చెప్పిన విషయం కొత్త రేషన్ కార్డుల హామీ.గత బీఆర్ఎస్ పదేండ్లలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదు.దాంతో ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన రేషన్ కార్డులే ఇప్పటికి ఉన్నాయి.దీనివల్ల చాలామంది ఇబ్బందులు పడుతున్నారు.కొత్తగా పెండ్లి చేసుకున్న వారి కష్టాలు వర్ణణీతం.ప్రభుత్వం ఏ పథకం అమలు చేసిన రేషన్ కార్డునే ప్రమాణికంగా తీసుకుంటుంది.దాంతో కొత్త రేషన్ కార్డులు లేకపోవడంతో చాలామంది అర్హులు పథకాలకు దూరం అవుతున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఆ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా కొత్తరేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని అబ్బిదారులు కోరుతున్నారు.రేషన్ కార్డులు ఇచ్చిన తరువాతే అన్ని పథకాలు అమలు చేస్తే లబ్దిదారులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు.

**పింఛన్ల పెంపు...**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పింఛన్లు డబుల్ చేస్తామని హామీ ఇచ్చింది.ప్రస్తుతం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు రూ.2వేలు పింఛన్ వస్తోంది.వికలాంగులకు రూ.4వేల పింఛన్ వస్తోంది.వీటిని రెట్టింపు చేస్తామని కాంగ్రెస్ చెప్పింది.అయితే ఈ ఆరు నెలల్లో పాత పింఛన్లే ఇచ్చారు.ఇప్పుడు అయినా పింఛన్లు పెంచుతారనే ఆశతో లబ్దిదారులు ఉన్నారు.

**నిరుద్యోగుల ఎదురుచూపులు...**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర నిరాశకు గురి చేసింది.స్వరాష్ట్రంలో తమ ఉద్యోగాలు దక్కుతాయని భావించిన వారి ఆశలు నెరవేరలేదు.దాంతో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుంది.గత ఎన్నికల్లో నిరుద్యోగులు బిఆర్ఎస్‌ను పట్టుబట్టి మరీ ఓడించారు.నిరుద్యోగులు ఏకమై కాంగ్రెస్‌కు పట్టం కట్టారు.ఇప్పుడు ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎంతో ఆశతో ఉన్నారు.కాంగ్రెసన జేబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరుతున్నారు.ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూపు-1, డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసింది.వీటి ప్రక్రియ కొనసాగుతోంది.వీటితో పాటు ఇతర శాఖల్లో ఖాళీగా ఉన్న భర్తీలను సైతం పూర్తిగా భర్తీ చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

**రైతుకు భరోసా..**

రాష్ట్ర పురోగతిలో ప్రధానమైన రంగం వ్యవసాయ.రైతును రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాల్సిన అవసరం ఉంది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు కింద ఎకరాలకు రూ.5వేల చొప్పున ఏడాదికి రెండు సార్లు రూ.10వేలు ఇచ్చింది.అయితే కొన్ని కారణాల వల్ల గత యాసంగికి రైతుబంధునే ఇచ్చింది.ప్రస్తుత ఖరీఫ్‌కు మాత్రం రైతు భరోసా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.గత ప్రభుత్వం ఎన్ని ఎకరాలు భూమి ఉన్నా రైతుబంధు ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం కటాఫ్ పెట్టాలని భావిస్తోంది.వెంటనే కటాఫ్ నిర్ణయించి రైతులకు భరోసా డబ్బులు ఇవ్వాల్సిన అవసరం ఉంది.అలాగే కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వాలని కోరుతున్నారు.దీనికితోడు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని సిఎం ప్రకటించారు.దీనికి ఆగస్టు15 గడువు పెట్టారు.దీని విధివిధానాలపై కూడా రైతులు ఎదురు చూస్తున్నారు.అలాగే విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని,పంటలకు భీమా సౌకర్యం,పంటలకు బోనస్ కూడా అమలు చేయాల్సి ఉంది.అలాగే రైతు భీమా కూడా అమలు చేయాల్సి ఉంది.ఇలా రాష్ట్ర ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఆశలతో ఉన్నారు.ఎన్నికల వ్యవహారం ముగిసిన నేపథ్యంలో సక్షేమ పథకాలు,గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## డీఎస్ మృతి బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు

-పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి

పరకాల, జూన్ 30, ప్రభాతవార్త



ఉమ్మడి రాష్ట్రంలో మాజీ మంత్రిగా, ఎంపీగా డి.శ్రీనివాస్ బడుగు బలహీన వర్గాలకు విశేష సేవలందించారని, దేశానికి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ దిగ్గజనేత డి.శ్రీనివాస్ మరణం చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి ఒక ప్రకటనలో విచారణ వ్యక్తం చేశారు. డీఎస్ సాధారణ స్థాయి ఎన్నో ఆటుపోట్లు, ఒడిదొడుకులు ఎదుర్కొంటూ ఎంపీగా మంత్రిగా ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. నాటి రాజకీయాలలో ఎంతో కీలకపాత్ర పోషించారని ఆయన రాజకీయ చరిత్రను గుర్తు చేసుకున్నారు. డీ.శ్రీనివాస్ మృతి ఆయన కుటుంబానికే కాకుండా వివిధ అనగారిన వర్గాల ప్రజలకు తీరని లోటని అన్నారు. ఆ భగవంతుడు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## సింగరేణి ఆస్పత్రిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు అన్నారు. ఆయన ఆదివారం బ్రాంచి కమిటీ నాయకులతో కలిసి ఆస్పత్రిని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోగులకు సదుపాయాలతో పాటు వైద్యసేవలు మెరుగుపరచాలన్నారు. ఆస్పత్రిలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, వీటి పరిష్కారానికి ఏరియా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కాలనీల్లో దోమల నివారణకు ఫాగింగ్, పిచ్చిమొక్కలను తొలగించాలని అన్నారు. ఆస్పత్రిలోని సమస్యలపై ఏరియా జీఎంను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిల్వేరు గట్టయ్యయాదవ్, షాబుద్దీన్, సంతోష్, చరణ్, రాము, రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో చోరీ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 :

మణుగూరు పట్టణంలో శనివారం రాత్రి ఫ్యాన్సీ, మొబైల్ షాపులో దొంగలు చోరీకి పాల్పడ్డారు. షాపు షట్టర్ తాళాలను పగలగొట్టి రూ.18వేల నగదును ఎత్తుకెళ్లారు. ఆదివారం బాధితుని ఫిర్యాదుమేరకు మణుగూరు పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పి.ఈ.టి గుడెల్లి నాగయ్య పదవీ విరమణ

మహబూబాబాద్ నెట్రూసెంటర్,జూన్30,ప్రభాతవార్త



జిల్లాకేంద్రంలోని నైన్‌పోర్షన్ స్ట్రీట్‌లో నివాసం ఉంటున్న పిఈటి గుడెల్లి నాగయ్య పదవీ విరమణ పొందారు. ఈ మేరకు ఆయన బాల్య స్నేహితులు ఆదివారం నాగయ్య దంపతులను సన్మానించి మెమోంటోను అందజేశారు. అనంతరం హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీవిరమణ ఉద్యోగంలో ఒక భాగమే అన్నారు. మానవులు చేసే తప్పిదాలకు మానవులే అంతరించపోయే ప్రమాదం ఉందని తిరిగి మానవుడే స్వతగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలన్నారు. గత వేసవిలో ఢిల్లీ లాంటి నగరాల్లో ఎండదెబ్బకు ఎంతమంది చనిపోయారో అందరికి తెలిసిందే అన్నారు. ఇలాంటి పరిస్థితులు రాబోయే భావితరాలకు రాకుండా ముందు జాగ్రత్తగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వీరస్వామి, బండ ఆశయ్య, ఉప్పలయ్య, కొమిరె ఉప్పలయ్య, వీరస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలి



మహబూబాబాద్,జూన్30,ప్రభాతవార్త

గిరిజనుల హక్కుల సాదనకై నేడు హైద్రాబాద్‌లోని గిరిజన సంక్షేమ భవన్‌లో తలపెట్టిన ధర్నాలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్ కల్పించాలని, తండాలు, గూడెంల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. తదితర డిమాండ్‌ల పరిష్కార సాధనే లక్ష్యంగా నిర్వహిస్తున్న ధర్నాలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య బాలాజీ, జాటోతు వెంకన్న, దేవేందర్, ధరావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనధికార రేషనలైజేషన్‌ను ఆపాలి

**-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం**

మహబూబాబాద్ రూరల్,జూన్30,ప్రభాతవార్త

రాష్ట్రంలో చేపడుతున్న అనధికార రేషనలైజేషన్‌ను వెంటనే ఆపాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల మూతబడనీయమని మూసేసిన వాటిని కూడా తెరిపిస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు భిన్నంగా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్‌జిటి బదిలీల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో చాలా పాఠశాలల్లో ఖాలీలు చూపించడం లేదని దీనికంటే ముందు కూడా విద్యార్థుల సంక్య తక్కువగా ఉందనే నేపంతో పోస్టులను నింపలేదన్నారు. గతంలో ప్రత్యేక నిబంధనలు రూపొందించి ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి కనీస సమాచారం ఇచ్చి రేషనలైజేషన్ చేశావారని ప్రస్తుతం బదిలీల్లో ఆయా ఖాలీలను చూపకుండా రేషనలైజేషన్ చేస్తున్నారన్నారు. టిచర్ పోస్టుల అనధికారిక క్రమబద్ధీకరణను మహబూబాబాద్ జిల్లా టిపిటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అన్ని ఖాళీలను చూపించి బదిలీల అనంతరం మిగిలిన వాటిని ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా బదిలీల వెబ్ఆప్షన్ ప్రక్రియను మరోక్కరోజుకు పొడించాలన్నారు. ఆయన వెంట సంఘం ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.

## గోర్‌బంజారా జాతీయ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

గార్ల, జూన్30 ప్రభాతవార్త:



హైదరాబాద్ రవీంద్రభారతీలో నిర్వహించే గోర్ బంజారా జాతీయ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు గంగావత్ అశోక్‌నాయక్ పిలుపునిచ్చారు. మండల పరిధి చిన్నకిష్టాపురం గ్రామంలో ఎల్‌హెచ్‌పిస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధి నుండి అధికసంఖ్యలో గోర్‌బంజారా జాతీయ ఆత్మయ సమ్మేళనంలో పాల్గొని జయప్రదంచేయాలని కోరారు. భూక్య అర్జున్‌నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు గంగావత్ కృష్ణ, మాళోత్ వెంకటేష్, భూక్య పవన్‌కుమార్, భూక్య ఉదయ్, కిరణ్, భూక్య రమేష్, గంగావత్ మహేష్, కిరణ్‌నాయక్, తదితరులున్నారు.

## ఆదివాసుల తిరుగుబాటును స్మరించుకుందాం

గార్ల, జూన్30 ప్రభాతవార్త:




బ్రిటీష్ వలసవాదానికి వ్యతిరేకంగా జరిగిన భారత స్వాతంత్ర్య పోరాటంలో జూన్30ను ఆదివాసులు హక్కుల కోసం తిరుగుబాటు చేసిన రోజును స్మరించుకోవాలని ఆల్‌ఇండియా ట్రైబల్ ఫోరం(ఏఐటిఎఫ్) రాష్ట్ర నాయకులు గుగులోత్ సక్రు అన్నారు. ఆదివాసుల తిరుగుబాటు రోజును స్మరించుకుంటు ఆదివారం చిన్నకిష్టాపురం కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మనభూములు మన అడవులు సహజవనరుల రక్షణకై ఐక్యం కావాలిసిన సమయం ఆసన్నమైందని, సంతూలాల్ ఆదివాసుల చారిత్రాత్మక తిరుగుబాటును ఆపోరాటంలో అమరులైన సిద్ధుకాను లాంటి అనేకమంది ఆదివాసి అమరుల త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు. సామాజిక, ఆర్ధిక పరిస్థితులపై జరుగుతున్న దాఢులను ప్రతిఘటించవలసిన అవసరం ఎంతైనా ఉందని పెర్కొన్నారు. మనభాష సంస్కృతి రాజ్యాంగ హక్కుల రక్షణకై పోరాడాదమని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రవి, పాపయ్య, సుశీల, కళమ్మ, రాధమ్మ, పాపమ్మ, తదితరులున్నారు.

## అతిధి అద్యాపక పోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాలి

గార్ల, జూన్30 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈవిద్యాసంవత్సరంలో కామర్స్1, తెలుగు1, కంప్యూటర్1 పోస్టుల భర్తికి అర్హులు, అర్హత కలిగిన అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నరసమ్మ ఒక ప్రకటనలో పెర్కొన్నారు. కామర్స్, తెలుగు, కంప్యూటర్ సంబందిత సబ్జెక్టులలో మాస్టర్ డిగ్రీలో జనరల్, బిసి కెటగిరి అభ్యర్థులు 55శాతం మార్కులు, ఎస్స, ఎస్టి అభ్యర్థులు 50శాతం మార్కులు కలిగి ఉండాలని, పిహెచ్‌డి, నెట్, స్లెట్ ఉన్నవారికి ప్రధాన్యత ఇవ్వబడునని, బోధానానుభవం ఉన్నవారు సర్వీస్ సర్టిఫికెట్ ధరఖాస్తులకు జతచేయాలని పెర్కొన్నారు. కమీషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు వేతనాలు ఇవ్వబడునని, ఆసక్తి ఉన్నవారు జీరాక్సులు జతచేసి జులై3 సాయంత్రం 4గం.ల లోపు ధరఖాస్తులను గార్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందజేయాలని, జులై4న ఉదయం 10గం,లకు మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వూలు నిర్వహించబడునని ఆమే పెర్కొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటి ఎన్నిక

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటిని రాష్ట్ర కార్యదర్శి నడికూడ మండల ఇంచార్జ్ ఏకు శంకర్ ప్రకటించారు.గ్రామ అద్యక్షుడిగా కంటాత్మకూర్ భాస్కర్ మాదిగ,అధికార ప్రతినిదిగా కంటాత్మకూర్ అనిల్,ఉపాద్యక్షుడుగా మంతపురి బాబు,ప్రధానకార్యదర్శిగా కన్నూరు అన్వేష్ మాదిగ,ప్రచార కార్యదర్శి చెరిపల్లి సుధాకర్ మాదిగ.గౌరవ సలహాదారు కుమ్మరి నరేష్ మాదిగ మరియు మిగతా సభ్యులను ఎన్నుకున్నట్టు తెలిపారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## అక్రమ కట్టడాలు నిలిపివేయాలి

మరిపెడ,జూన్30,ప్రభాతవార్త



మండలంలోని గుండెపూడి గ్రామంలో మరిపెడకు సంబందించిన అక్రమ కట్టడాలను నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం డిప్యూటి తహశీల్దారకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గుండెపూడి గ్రామంలో 430సర్వే నెంబర్లు మరిపెడ మున్సిపాలిటికి సంబందించిన డంపింగ్‌యార్డు మాగ్రామంలో ఏర్పాటు చేయడం సరికాదన్నారు. డంపింగ్‌యార్డుతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అనారోగ్యాల బారిన పడుతారని అన్నారు. మరిపెడ మున్సిపాలిటికి చెందిన డంపింగ్‌యార్డును మరిపెడలోనే ఏర్పాటు చేసుకోవాలన్నారు. వెంటనే డంపింగ్‌యార్డు పనులను నిలిపివేయాలని లేనియెడల గ్రామప్రజల సహకారంతో రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా చేయడానికి సిద్దంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దాలి

**-మరిపెడ సిఐ హతిరాం**

మరిపెడ,జూన్30,ప్రభాతవార్త



మరిపెడ మండలాన్ని గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సమకరించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.హతిరాం అన్నారు. ఆదివారం మండలంలోని తాళ్లఉకల్ గ్రామంతో పాటు జాత్తాండ వివిధ గిరిజన తండాలలో పోలీస్ సిబ్బందితో ఏకకాలంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 20లీటర్ల నాటుసారాయి స్వాదీనం చేసుకొని 300లీటర్ల బెల్లంపానకాన్ని ద్వంసం చేసి అందుకు బాధ్యులైన ఐదుగురిపై కేసునమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మరిపెడ సర్కిల్ పరిధిలోని అక్రమాలకు పాల్పడొద్దన్నారు. అధిక జనార్జనతో అక్రమ వ్యాపారాలు చేసి కటకటాల పాలుకావొద్దని సూచించారు. మీ ప్రాంతాలలో ఎవరైనా అక్రమ వ్యాపారాలకు పాల్పడితే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారిం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పార్టీకి పుల్లన్న రాజీనామ

బయ్యారం,జూన్30,ప్రభాతవార్త

సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి చంద్రన్న వర్గం పార్టీకి ఎస్.పుల్లన్న ఆదివారం తన జిల్లాపార్టీ కార్యాదర్శి బాధ్యతలతోపాటు, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశోక్ పార్టీని నడిపిస్తున్న తీరును గమనించి ఎంతమాత్రం పార్టీని, ఉద్యమాన్ని ముందుకు తీసుకవెళ్లలేరనే నిర్ధారణకు వచ్చి రాజీనామ చేయాలని నిర్ణయించుకున్నానన్నారు. చంద్రన్న, అశోక్‌లు అనుసరిస్తున్న పద్ధతి విప్లవోద్యమానికి నష్టం వాటిల్లేలా ఉందన్నారు. తాను యధావిధిగా సాధినేని వెంకటేశ్వరరావు నాయకత్వంలోని న్యూడెమోక్రసి నిర్మాణంలో ఉండి పనిచేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు.

## విద్యార్థికి అభినందన సన్మానం

*తరిగొప్పుల, జూన్ 30 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలంలోని భోజ్యతండాకు చెందిన లావుడ్యా నరహరి కుమారుడు లావుడ్యా ప్రవీణ్ ఐటీ జేఈఈ అడ్వాన్-2024 ఫలితాలలో ఆల్ ఇండియా ఆరవ ర్యాంక్ సాధించాడు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ భూక్యజూంలాల్, మాజీ సర్పంచ్‌లు రవి, నాం బాలయ్య, పొగాకుల రవి, కర్ణకంటి రాజు, చిరంజీవి తదితరులు విద్యార్థి ప్రవీణ్‌ను అభినందించి ప్రోత్సాహ బహుమతి అందచేసి శాలువాతో సత్కరించారు.

## జాతీయ షెడ్యూల్ క్యాస్ట్ కమిషన్ సభ్యులు రామచందర్‌కు స్వాగతం పలికిన రిజిస్ట్రార్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 30 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి జాతీయ షెడ్యూల్ క్యాస్ట్ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌ను పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా కేయూకు విచ్చేసిన వడ్డేపల్లి రామచందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికినట్లు రిజిస్ట్రారన తెలియచేశారు. ముందుగా విశ్వవిద్యాలయ దూరవిద్యకేంద్ర ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వసతిగృహ సంచాలకులు డాక్టర్ ఎల్‌పి.రాజ్‌కుమార్, ఎస్‌సి ఎస్టీ సెల్ సంచాలకులు డా.టి.రాజమని, హిస్టరీ విభాగ అధిపతి డా.సిహెచ్.రాజ్‌కుమార్, సహాయ రిజిస్ట్రార్ సిహెచ్.ప్రణయ్‌కుమార్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల సీజ్

*రఘునాథపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :*




మండలంలోని మండలగూడెం గ్రామంలో వాగునుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న పక్కాసమాచారంతో ఆదివారం పోలీసులు ఇసుక ట్రాక్టర్ సీజ్‌చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అక్రమంగా వాగునుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు దాసరి కమలాకర్, ఉత్తపు రాజు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మండలంలో ఎవరైనా ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుకతరలిస్తే వారిపై చట్టరిత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## ఘనంగా పాకాల మహిళా బ్యాంక్ వార్షికోత్సవం

*నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త*



పాకాల మహిళా బ్యాంక్ 23వ వార్షిక మహాసభ పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా బ్యాంకు నందు మూడు వేల పైచిలుకు సభ్యులు గల సంఘంలో ఈ ఆర్థిక సంవత్సరం 25 లక్షల నికర లాభం ఆర్జించిందని అన్నారు. ఆరు కోట్లతో సంఘం వివిధ రుణాల ద్వారా సభ్యులకు ఆర్థికంగా అండగా ఉందని అన్నారు. సంఘాన్ని నమ్మి ఫిక్స్ డిపాజిట్లు పెరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. వ్యాపార రుణాలు, పాడిగేదెల రుణాలు, వయవసాయ రుణాల ద్వారా సంఘం సభ్యులను ఆర్థికంగా నిలదొక్కుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఇమ్మడి పద్మ, గొర్రె రాధా, గండు శ్రీదేవి, గాధగోని నిర్మల, రాపాక మాణిక్యం, మండల పద్మ, దేవుల్లపల్లి వాణి, బొమ్మగాని మంజుల, గొడిశాల రజిత, లీగల్ అడ్వైజర్ పెండెం శివానంద్, సంఘ సిబ్బంది కీసర విజయ, రంజిత్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్‌పిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అంకేశ్వరపు రమేష్

*నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త*



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అంకేశ్వరపు రమేష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య అన్నారు. ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన అంకేశ్వరపు రమేష్ గత 30 సంవత్సరాలుగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పని చేస్తూ భారత రాజ్యాంగం నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామ గ్రామాన తీసుకువెళుతూ విద్యార్థులకు రాజకీయ చైతన్యం కల్పిస్తూ ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంకేశ్వరపు రమేష్ సేవలను గుర్తించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జా తారకం రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా రమేష్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## పాన్‌షాపులో చోరి

*చెన్నారావుపేట, జూన్ 30, ప్రభాతవార్త*

పాన్‌షాప్‌లో చోరి జరిగిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో నెలకొంది. బాధితుడు ఎలకంటి కృష్ణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక బస్టాండు సమీపంలో తాను పాన్‌షాపు నడుపుతున్నాడన్నారు. రోజు మాదిరిగానే షాపును మూతవేసి ఇంటికవ వెళ్లాడన్నారు. ఉదయం వెళ్లి చూసే సరికి షాపు డోరు పగులగొట్టి ఉందన్నారు. కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు లోపలికి చొరబడి అందులో ఉన్న వస్తు సామాగ్రి ఎత్తుకెళ్లారన్నారు. సుమారు వీటి విలువ రూపాయలు 7వేలు ఉంటుందన్నారు. కాగా దీనిపై పోలీసులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## చెన్నారావుపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చెన్నారావుపేట, జూన్ 30, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన వారంతా ఒక వేదికపై కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో చదివిన నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాడు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సాంబయ్య, జనార్ధన్, కృష్ణమూర్తి, దేవేందర్‌లను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

*తొర్రూరు,జూన్ 30,ప్రభాతవార్త,*



తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1989 90 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో అందరూ ఒకే చోట చేరి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.గత స్మృతులను నెమరు వేసుకున్నారు.34 సంవత్సరాల తర్వాత విద్యార్థులు అందరూ ఒకే చోట చేరడంతో వారు ఎంతో ఆనందంగా గడిపారు.ఆ తరగతిలో చేసిన చిలిపి జ్ఞాపకాలను తలుచుకొని అందరూ ఎంతో ఉత్సాహంగా గడిపారు.ఆనాటి గురువులు హనుమాన్ల రంగారెడ్డి కిషన్ రావు సత్యారెడ్డి లలితా మేడం విజయలక్ష్మి,శ్రీనివాస్ రంగారెడ్డి సార్లను శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.పదవ తరగతి విద్యార్థి సంఘాన్ని రిజిస్టర్ చేయించుకుని ప్రతి సంవత్సరం ఇదేవిధంగా కార్యక్రమాలు కొనసాగిస్తామని కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు కుర్ర శ్రీనివాస్,వజిన పల్లి అనిల్ కుమార్,డాక్టర్ ఎస్ నాగవాణి సిహెచ్ రాము,డి రాజు,నిమ్మల వెంకన్న మారిపల్లి రాజు గాదె గాని రాంబాబు,జి మంగయ్య,అలువాల సోమయ్య,మంగళపల్లి ఆశయ సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వసతులు లేక హాస్టల్ విద్యార్థుల ఇబ్బందులు

*చిన్నగూడూరు,జూన్30,ప్రభాతవార్త*




మండలంలోని ఎస్సి హాస్టల్ విద్యార్థులు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరబాబు అన్నారు. ఆదివారం హాస్టల్ విద్యార్థులతో కలసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన వర్షానికి హాస్టళ్లలోకి పాములు వచ్చాయని దీంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. స్థానిక వార్డెన్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని ఇదే విషయమై హాస్టల్ వార్డెన్‌ను ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. వార్డెన్ అందుబాటులో లేరని, స్థానికంగా ఉండడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శిథిలావస్థలో ఉన్న భవనాన్ని మార్చి సొంత భవనానికి పిల్లలను తరలించాలన్నారు. ఈ ధర్నాలో సంఘం మండల అధ్యక్షుడు గాడిపల్లి కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇసుక దందా

*చిన్నగూడూరు,జూన్30,ప్రభాతవార్త*



మండలంలో శాంతిభద్రతలు కాపాడుతూ అక్రమ వ్యాపారాలను నిర్మూలించాల్సిన అధికారి ఇసుక దందాకు పాల్పడుతున్నట్లు ఆదివారం మండలంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని ఆకేరువాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం మండల ప్రజలు అడ్డుకొని ప్రశ్నించగా ట్రాక్టర్ డ్రైవర్ ఎస్సై తోలిస్తున్నారని చెప్పడంతో వారు ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు. అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోవాల్సిన అధికారే అక్రమంగా ఇసుకను రవాణా చేయించడం ఏంటని నోరెళ్లబెట్టారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న అధికారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వెంటనే చేపట్టాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు

నేరేడుచర్ల జూన్ 30 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ తక్షణమే చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం నేరేడుచర్ల మండలంలోని బోడలదిన్న గ్రామంలో జరిగిన సిపిఐ పార్టీ మరియు ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశానికి హాజరై మాట్లాడారు. తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడి దాదాపు 7 నెలలు కావస్తుందని, ప్రభుత్వ సంక్షేమపథకాలు కావాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని అధికారులు పేర్కొంటున్న విషయం తెలిసిందేనన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు కూడా జారీ చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. సంక్షేమ పథకాలలో అర్హత ఉండాలంటే రేషన్ కార్డు కావాలని మెలిక పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నూతనంగా తెలంగాణలో ఏర్పడ్డ ప్రభుత్వం ముందుగా అందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్‌చేశారు. గతంలో అనేక మందికి రేషన్ కార్డు లేకపోవడం అలాగే నూతనంగా వివాహం చేసుకున్న జంటలకు రేషన్



కార్డులు లేకపోవడం వల్ల రూ.500 గ్యాస్ పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకంతోపాటు ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని విచారం వ్యక్తంచేశారు. తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేసి ఆగష్టు 15 నాటికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుటుంబాల వారికి రేషన్ కార్డులు అందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల దరిచేరేందుకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమర్రాజు వెంకట్, రైతు సంఘాల నాయకులుయల్లబోయిన వెంకన్న, యల్లబోయిన నర్సయ్య, దామరచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులంతా వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటించాలి

మేళ్లచెరువు జూన్ 30 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో ఆదివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులంతా వరినారుపెంపకంలో వ్యవసాయశాఖ సలహాలను, సూచనలను పాటించాలన్నారు. మొలక కట్టిన మేలురకం వరి విత్తనాలను చల్లుకోవాలని, వంగడాలు బలంగా ఉంటేనేగింజలు కూడా ధృడంగా వచ్చి అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. వరినారు మడి తయారీకి రెండు వారాల ముందు రెండు కుంటల మడికి 2 క్వింటాళ్ల బాగా మాగిన పశువుల ఎరువును వేసి రెండు, మూడు పర్యాయాలు కలియదున్నాలన్నారు. ఎకరం పొలంలో నాటు వేసుకోవడానికి 2 కుంటల మడిలో అతి సన్న గింజ రకాలైతే 15 కిలోల వరి విత్తనాలు, మామూలు రకాలైతే 20 కిలోలు, దొడ్డు రకం అయితే 25 కిలోల వరివిత్తనాలను మడిలో చల్లుకోవాలన్నారు. వరి విత్తనం దట్టంగా చల్లుకుంటే నారు పెరుగుదల బలహీనంగా ఉంటుందని అందువలన దట్టంగా చల్లకూడదని అన్నారు. నారు మడిలో వరి విత్తనాలు చల్లే ముందు 2 కుంటల నారుమడికి రెండు కిలోల నత్రజని, వరి విత్తనాలు చల్లి 15 రోజులకు కిలో భాస్వరం, కిలో పొటాష్ ఎరువులను వేయాలన్నారు. మొలక కట్టిన విత్తనాలు చల్లి వారం రోజులు ఆరుతడి ఇచ్చి ఆ తర్వాత మొక్క దశలో పలుచగా నీరు ఉంచాలన్నారు. జింక్ లోపం నివారణకు లీటర్ నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపిన ద్రావణాన్ని పిచికారీ చేయాలన్నారు. నారుమడిలో ఊద, ఒడిపిలి వంటి గడ్డిజాతి కలుపు నివారణకు వరి విత్తనాలు విత్తిన 15 రోజులకు సైహాలోఫాప్ పీబ్యూటైల్ 1.5 మి.లీ. లేదా అన్ని రకాల కలుపు ఉన్నప్పుడు బిల్‌ఫైరీ, బ్యాక్ సోడియం 0.5 మి.లీ. 1 లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. నారు పీకడానికి వారం రోజుల ముందు ఎకరానికి సరిపోయే నారు మడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలు చల్లుకోవాలన్నారు. నాటు వేసే సమయంలో వరినారును దూరం నుంచి విసరకూడదని అన్నారు. అధిక దిగుబడులను సాధించేందుకు ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ సలహాలను, సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పట్టణ పద్మశాలీ సంఘం కమిటీ రద్దు

- ఆగష్టు 1న నూతన కమిటీ ఎన్నిక

**పద్మశాలీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గుర్రం మార్కండేయ**

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 30 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ పద్మశాలీ సంఘం ప్రస్తుత కమిటీని రద్దు చేసి ఆగష్టు 1న పట్టణ కుల బంధువుల సహకారంతో పద్మశాలీ సంఘం నూతన కమిటీని ఎన్నికచేయనున్నట్లు పద్మశాలీ సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు గుర్రం మార్కండేయ తెలియజేశారు. ఆదివారం పద్మశాలీ సంఘం భవనంలో పద్మశాలీ సంఘం ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు 1న ఏర్పాటు చేయబోయే పట్టణ నూతన కమిటీకి కుల సోదరులందరు హాజరై నూతన కమిటీ ఎన్నికకు సహకరించవలసిందిగా కోరారు. అలాగే జూలై 31న కుల సంఘం సమావేశం ఏర్పాటు చేయబడుతుందని ఈ సమావేశంలో పాత కమిటీ నిర్వహణ, పనితీరుపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రస్తుత కమిటీ అధ్యక్షులు పులిపాటి నర్సింహ, హుజూర్‌నగర్ పట్టణ భవన కమిటీ అధ్యక్షులు నామని కుమారస్వామి, సిలివేరు అంజయ్య, మిరియాల యాదగిరి, ముశం వెంకటేశ్వర్లు, శ్రీరామ్ వెంకన్న,



హుజూర్‌నగర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు చిన్న వీరమల్లు, హుజూర్‌నగర్‌టౌన్ మాజీ అధ్యక్షులు ముశం సత్యనారాయణ, బొద్దు గోవిందరావు, ఉదారి యాదగిరి, సైదులు, జెకె ట్రావెల్స్, పిండిప్రోలు కోటేశ్వరరావు, బొద్దు చందు, గంజి శ్రీనివాస్, నామని చంద్రశేఖర్, నామని మధు, నరేష్, ముశిని రవి, ముశిని శంభయ్య, ముశిని రామయ్య, పుట్టా వాసు, గజవెల్లి చంటి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల అధ్యక్షులు పుల్లారావు, నర్సింహ, టౌన్ పద్మశాలీ సంఘం కుల సోదరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 30 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బూరుగడ్డ గ్రామ ప్రత్యేక అధికారి తుమ్మల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ మండల పరిధి లోని బూరుగడ్డ గ్రామంలో గత 10 రోజుల క్రితం డెంగీ పాజిటివ్ కేసు గుర్తించడంతో సంబంధిత అధికారులు అప్రమత్తమై పలు నివారణ చర్యలు చేపట్టారు. బూరుగడ్డ గ్రామ పంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించి వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. గ్రామ కార్యదర్శి గిరిజాకుమారి, ఏఎన్ఎం విజయ, సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

నేరేడుచర్ల జూన్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకంపై నేరేడుచర్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో జూలై 1న అభిప్రాయాల సేకరణ కోసం సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు పిఏసిఎస్ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గం.లకు స్థానిక పిఏసిఎస్ ఆవరణలో నిర్వహించే అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు హాజరవుతున్నందున రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ అమూల్యమైన అభిప్రాయాలను వెల్లడించాలని కోరారు.

## మిత్రుని కుటుంబానికి స్నేహితుల ఆపన్నహస్తం

**రూ.1 లక్ష 65 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు అందజేత**

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 30 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన మిత్రుడు కస్తాల మహేష్ ఎన్‌సిఎల్ సిమెంట్ ఫ్యాక్టరీనందు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతిచెందటంతో తమ వంతుగా ఆ కుటుంబానికి సహాయంగా 1991-92 10వ తరగతి బ్యాచ్ మిత్రులు అందరు సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. మిత్రులందరు తలా ఒక చేయి వేసి కలిసి రూ.1 లక్ష 65 వేలను పోగు చేసి వాటిని కుటుంబ సభ్యులు ముగ్గురి పేర్ల మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆదివారం అందించారు. నిరుపేద కుటుంబం కావడంతో వీరిని ప్రభుత్వం కూడా ఆదుకోవాలని విన్నవించారు. ఏఎన్ఎం చదివిన మిత్రుని భార్యకు ప్రభుత్వం తమ వంతుగా ఎక్కడైనా ఏఎన్ఎంగా అవకాశం ఇప్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తేలుకుంట్ల శ్రీనివాస్, అశ్వినికుమార్, వక్కవంతుల గౌతమ్, పులిచింతల లక్ష్మి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఎస్‌బిఐ మేనేజర్‌కు సన్మానం

నేరేడుచర్ల జూన్ 30 ప్రభాతవార్త



నేరేడుచర్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో మేనేజర్‌గా విధులు నిర్వహించిన ఫణికుమార్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు ఖాతాదారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టు శాలువాలతో, పూలమాలలతో, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేశరాజు వినాయకరావు, కేశరాజు లక్ష్మి, బొద్దుపల్లి సుందరయ్య, రావకొండ రవికుమార్, చిలుకూరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు జూన్ 30 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యదేవునికి సూర్యనమస్కారములు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, హారతులు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేటి నుండి అమల్లోకి కొత్తచట్టాలు

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

నేటి నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 అమలులోకి రానున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయన్నారు. నూతన చట్టాలపై ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి నెల రోజుల పాటు శిక్షణ, అవగాహన కార్యక్రమం ముగింపు కార్యక్రమం నిర్వహించగా ఎస్పి కిరణ్ ఖరే పాల్గొని నూతన చట్టాల నిర్వహణతో పాటు, విచారణలో పాటించవలసిన నూతన విధానాలపై పోలీసు అదికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ,అమల్లోకి రానున్న కొత్త చట్టాలు మనదేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభిచనున్నామని పేర్కొన్నారు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్దతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. భారత్ స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలస పాలన నాటి న్యాయచట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ నిర్వహించడం, జరుగుతోందని ఎస్పిగారు గుర్తు చేశారు. ఇన్నేళ్లలో భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదు ర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూప



కల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సం హిత, భారతీయ సాక్ష్య అధి నియం మనదేశ శాంతి భద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన చట్టాల కార్యక్రమ ఇంచార్జి డిఎస్పి నారా యణ నాయక్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, రత్నం జిల్లా పరిధిలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# భయం లేని మిల్లర్లు

మొదటి పేజి తరువాత

సిఎంఆర్ ధాన్యాన్ని కొందరు మిల్లర్లు తమ సొంత సరుకు మాదిరిగా అమ్ముకుని వ్యాపారానికి పెట్టుబడులుగా వాడుకుంటున్నారు. ఇదొక పెద్ద కుంభకోణం... మహబూబాబాద్ జిల్లాలో బైటపడిన అక్రమం విలువ సుమారు రూ.31కోట్లు... ఇంకా బయటపడకుండా ఎన్నికోట్లకు ఉందో....? నదురు బెదురూ లేకుండా మిల్లర్లు బరి తెగింపుపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. కొందరు కక్కుర్తి అధికారుల అండ లేకుండా మిల్లర్లు ఇంతగా బరి తెగిస్తారా అంటూ కొందరు బహిరంగంగానే వ్యాఖ్యా నిస్తున్నారు. సిఎంఆర్ ధాన్యంపై నిత్యం పర్యవేక్షించాల్సి న అధికారుల తీరు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఉందంటూ విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ప్రతి సంవత్సరం రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు కష్టమ్ మిల్లింగ్ కోసం అప్పజెప్పుతుంది. ఆ ధాన్యాన్ని మిల్లు ఆడించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బియ్యాన్ని నిర్ణీత గడువులోపు మిల్లర్లు ప్రభుత్వానికి అప్పజెప్పాల్సి ఉంది. ఈ వ్యవహారం సజావుగా సాగే విధంగా పౌర సరఫరాలశాఖ జిల్లా అధికారి నేతృత్వంలో పర్యవేక్షణ జరుగుతుంది. అయితే కొంతమంది మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని బియ్యం ఆడించి ప్రభుత్వానికి అప్పజెప్పకుండా కొన్నిసాకులు చూపుతూ వేలాది టన్నుల ధాన్యం నిల్వలను తమ వద్దే ఉంచుకొని వాటిని గుట్టుగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. కొంత మంది అవినీతి అధికారుల అండతో కోట్లాది రూపాయల ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లు అమ్ముకొని ఆ డబ్బును తమ పెట్టుబడులకు వాడుకుంటూ ఆ ధాన్యం నిల్వలపై ఒత్తిడి వచ్చినప్పుడు రెండవ సీజన్లో వచ్చే ధాన్యం కేటాయింపులను అడ్డుపెట్టుకొని పాత స్టాకు ఇదేనంటూ కొత్త స్టాకును చూపించి ప్రభుత్వానికి టోకరా వేస్తున్న మిల్లర్లు అనేక మంది ఉన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఇటువంటి అక్రమం ఇటీవల బయటపడింది. కొన్ని మిల్లులపై విజిలెన్స్ దాడులు జరిపితే ఆ దాడుల్లో 11వేల 379 టన్నుల ధాన్యం నిల్వలను ఆయా మిల్లర్లు అక్రమంగా అమ్ముకున్నట్లు నిర్ధారణ అయింది. ఆ ధాన్యం విలువ రూ.30కోట్ల 38లక్షలుగా నిర్ణయించారు. అంటే 11వేల టన్నుల ధాన్యాన్ని మిల్లర్లు బియ్యం ఆడించి అప్పజెప్పకుండా బరితెగించి అమ్ముకున్నకూడా ఆ బియ్యంపై నిత్యం పర్యవేక్షించాల్సి న పౌర సరఫరాల శాఖ వ్యవస్థ కళ్లు మూసుకుందని కొందరు బహిరంగంగా విమర్శిస్తున్నారు. విజిలెన్స్ బృందాలు ఆకస్మిక దాడులు నిర్వహించకపోతే ఈ అక్రమం కూడా బయటపడేది కాదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ అంశంలోనే పౌర సరఫరాశాఖలోని కొందరు అధికారులపై కూడా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆ శాఖలోని కొందరు అవినీతి అధికారుల అండదండలతోనే మిల్లర్లు ఇంతగా బరితెగించి ఉంటారనే వ్యాఖ్యలు సర్వత్ర వినిపిస్తున్నాయి. గత మూడు రోజుల క్రితం జిల్లాలోని కేసముద్రం పరిధిలో ఉన్న మూడు మిల్లులపై టాస్క్‌ఫోర్స్ బృందాలు విజిలెన్స్ అధికారులు దాడులు చేసి అక్రమార్కులపై



కేసులు పెట్టారు. కేసముద్రం మండలంలోని మారుతి రైస్ ఇండస్ట్రీస్‌లో 4,336 టన్నుల ధాన్యం మాయమైనట్లు తేలింది. ఆ ధాన్యం విలువ రూ.13.8కోట్లు ఉంటుందని అంచనా వేశారు. మరో మిల్లు మణికంఠ మిల్లులో 1236 టన్నుల ధాన్యం మాయం కాగా దాని విలువ రూ.3.89కోట్లు ఉంటుందని అధికారులు నిర్ధారించారు. దాంతో పాటు మహాదేవ రైస్ ఇండస్ట్రీస్‌లో 5807 టన్నుల ధాన్యం కనిపించకుండా పోయింది. దీని విలువ రూ.12.79కోట్లు ఇలా మొత్తం 11వేల379టన్నుల ధాన్యం మాయమైంది. మిల్లులోనే కాక స్టాకు గోదాముల్లో కూడా అధికారులు తనిఖీ చేశారు.అక్రమం జరిగిందని నిరా ్ధరించుకున్న అధికారులు ఆయా మిల్లుల యజమానులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు స్వయంగా అధికారులే వెల్ల డించారు. ఇది మూడు మిల్లులకు సంబంధించిన అక్రమ బాగోతం మాత్రమే... ఇలా అనేక మిల్లులు ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రచారంలో ఉంది. మరిన్ని మిల్లులపై ఇదే తరహా దాడులు జరిగితే మరిన్ని అక్రమాలు బయటపడతాయని ప్రజలు అంటున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ట్రీమ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు దక్కించుకున్న సింగరేణి సీఎండీ బలరాం

మొదటి పేజి తరువాత



జిల్లాల్లో సింగరేణి వ్యాపించి ఉన్న ప్రాంతాల్లో స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. దేశంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రభుత్వ, ప్రవేట్ రంగ సంస్థల్లో మొక్కలను పెంచటం కోసం విశేషంగా కృషి చేసినందున సింగరేణి సీఎండీ ఎన్ బలరాంకు ఈ అత్యుత్తమ అవార్డును అందజేయటం జరిగింది.

# ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా కన్వీనర్‌గా తరుణ్

**పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి**

**అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి**

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

**ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మనోహర్**

ములుగు, జూన్ 30, ప్రభాతవార్త :


ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ ఆదేశాను సారం ధర్మ సమాజ పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి సమాజాన్ని చైతన్య పరుచాలని ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మనోహన్ అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ములుగు జిల్లా కన్వీనర్‌గా గొర్రెపాటి తరుణ్‌ను నియమించడం జరిగింది. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మల్యాల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో ధర్మ సమాజ్ పార్టీ పటిష్టతకు నూతనంగా నియమితులైన తరుణ్ కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో పార్టీ నిర్మాణానికి, బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల తరపున పోరాటానికి సిద్ధం కావాలని ఆయన తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించాలని, మేమున్నామనే భరోసాను ప్రజలకు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ సందర్భాన్ని పురస్క రించుకొని నూతనంగా ములుగు జిల్లా కన్వీనర్‌గా నియమితులైన గొర్రె పాటి తరుణ్ మాట్లాడుతూ పార్టీ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తానని, డిఎస్‌పి పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నాపై ఎంతో నమ్మకంతో పదవిలో నియమించిన ధర్మ సమాజ్ పార్టీ గౌరవ అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండల కన్వీనర్ నెగరకంటి రాజశేఖర్, ములుగు మండల కన్వీనర్ పంగా యుగెందర్, గోవిందరావుపేట మండల కమిటీ సభ్యులు అన్వేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరు సారు అక్రమ ఇసుక దందాను ఆపండి..!!

మొదటి పేజి తరువాత

ఇసుక అక్రమ రవాణాను క్వారీల్లో తవ్వకాలను అడ్డుకోవాల్సి న మైనింగ్ శాఖలోని కొందరు అవినీతి అధికారుల అండదండలతోనే ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇసుక క్వారీలో గోదావరి నుంచి భారీ యంత్రాలతో ఇసుకను తీయొద్దని ప్రభుత్వ నిబంధనను పిసా వంటి ఏజెంట్ల చట్టాలను వీళ్లు ఎంత మాత్రం పాటించడం లేదు. భారీలారీలు ప్లొకెన్లు వంటి యంత్రాలతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను తోడేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ఈ ఇసుక అక్రమార్కుల వద్ద ఉండే పత్రాలపై చట్టాలకు అనుకూలంగానే ఉన్నట్లు చూపించే నకిలీ పత్రాలు కూడా ఉపయోగిస్తున్నారని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. అడవి బిడ్డలైనా గిరిజనులకు అటవి సంపదతో పాటు అడవిలోని గనులకు సంబంధించిన కూడా వారికే ఆదాయం వచ్చే విధంగా చట్టాలు రక్షణ కల్పిస్తున్నప్పటికి వాటిని రక్షించాల్సి న అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల గిరిజనులు అన్యాయానికి గురవుతున్నారని ఆ సంఘనాయకులు పేర్కొంటున్నారు. ఇసుక సొసైటీలు కొన్ని గిరిజన పేరున ఉన్నప్పటికి వాటిని గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని గిరిజనేతర అక్రమార్కులే ఆయా క్వారీలను నడిపిస్తున్నారని కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారని వారు పేర్కొంటున్నారు. ఈ విషయంలో మైనింగ్ శాఖ అధికారులకు తమ సంఘాలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన నామమాత్రపు స్పందన తప్ప అక్రమాన్ని అరికట్టడం గాని, గిరిజనులకు మేలు జరిగేలా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని వారు అంటున్నారు. గోదావరి నది నుండి స్టాక్ యార్డుకు భారీ యంత్రాలతో బహిరంగంగా ఇసుకను తరలిస్తున్నప్పటికి అధికారులు స్పందించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. గోదావరిలో 15అడుగుల లోతున ఇసుకను తవ్వుతున్న పట్టించుకున్న నాధుడు లేడని ఈ అక్రమం కొంతమంది అవినీతి అధికారుల అండదండలతోనే నడుస్తుందని వారు ఆరోపిస్తున్నారు.






**- గత నివేదికలపై మళ్లీ విచారణ జరగాలి -**

రాజుపేట పరిధిలోఉన్న కాళీమాత ఇసుక క్వారీ సొసైటీ, కత్తిగూడెం పరిధిలో ఉన్న శ్రీ ఆంజనేయ ఇసుక క్వారీలో అక్రమాల నిగ్గు తేల్చాల్సి న అధికారులు నామమాత్రపు తనిఖీలతో ముగించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ అక్రమాల విషయంలో ఉన్నతాధికారులకు సరైన నివేదిక ఇవ్వలేదనే ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గతంలో విచారణ జరిపి ఇచ్చిన నివేదికలపై పునఃర్విచారణ జరపాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి.